RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY    తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 84 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | బుధవారం, సెప్టెంబర్, 17, 2025 | పేజీలు : 8  వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 84 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Wednesday, September,17, 2025 | PAGES : 8  RS : 4 /- |




## స్విస్ టైటిల్ విజేత వైశాలి

**-2026 క్యాండిడేట్ టోర్నీకి అర్హత**

హాంగ్జౌ(చైనా): చదరంగం బోర్డుపై భారత గ్రాండ్‌మాస్టర్లు అదరగొడుతున్నారు. ముఖ్యంగా మహిళా గ్రాండ్‌మాస్టర్లు కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్‌తో పాటు తాజాగా ఆర్. వైశాలి స్విస్ టైటిల్‌ను కైవసం చేసుకొని రికార్డుపుటల్లోకెక్కింది. ఫిడే మహిళల వరల్డ్ కప్ టైటిల్‌తో దివ్య దేశ్‌ముఖ్ ఇటీవల చేజిక్కించుకొని కొత్త అధ్యాయం లిఖించగా..తాజాగా ఆర్. వైశాలి ప్రతిష్టాత్మక గ్రాండ్ స్విస్ టైటిల్ కైవసం చేసుకుంది. ఈ టైటిల్‌ను వైశాలి చేజిక్కించుకోవడం ఇది వరుసగా రెండోసారి. దీంతో వైశాలి ఈ టైటిల్‌ను రెండుసార్లు చేజిక్కించుకొన్న తొలి మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా రికార్డుపుటల్లోకెక్కింది.



## కృత్రిమ కాళ్ల అమరికకు ఆర్థికసాయం

**సిఎం రేవంత్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపిన యువకుడు**

**హైదరాబాద్, తెలంగాణ దిశ:** కృత్రిమ కాళ్లను అమర్చుకునేందుకు ఆర్థిక సాయం అందించి, మళ్లీ నడవగలిగేలా చేసినందుకు సిఎంకు ఓ యువకుడు కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండ జిల్లా దామెర మండలం, పులకుర్తి గ్రామానికి చెందిన గుండేటి రాహుల్ తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ని కలిశారు. ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన తనకు ప్రోత్సాహకం అందించి మళ్లీ నడిచేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్ 2, 2024న రైలులో రాజస్థాన్ వెళ్తున్న రాహుల్‌ను కొందరు దుండగులు రైలు నుంచికిందికి తోసేశారు. ఈ ఘటనలో రెండు కాళ్లు కోల్పోయిన రాహుల్‌కు సీఎం సహాయనిధి ద్వారా చికిత్సఅందించి, కృత్రిమ కాళ్లు అమర్చేందుకు ప్రభుత్వం సాయం చేసింది. అందుకు కృతజ్ఞతగా రాహుల్ తన కుటుంబంతో కలిసి వచ్చి మర్యాద పూర్వకంగా సీఎంను కలిశారు. తనను మళ్లీ నిలబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కటుఉంబ సభ్యులుకూడా సిఎం సాయం పట్ల అభినందనలు తెలిపారు.



## అక్రమంగా అమెరికాలో అడుగుపెడితే.. ఉగాండా జైలుకే..!

**– అక్రమ వలసదారులకు అమెరికా అధ్యక్షుడి లేటెస్ట్ వార్నింగ్**

వాషింగ్టన్: అమెరికాలోకి అక్రమంగా ప్రవేశిస్తే ఉగాండా, ఎస్వథిని, సౌత్ సూడాన్ లలోని జైళ్లకు పంపిస్తామని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. స్వదేశాలలో నేరాలు చేసి పారిపోయి తమ దేశంలోకి వస్తున్నారని అక్రమ వలసదారులపై ఆయన మండిపడ్డారు. అమెరికాలోకి వచ్చి మళ్లీ నేరాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బైడెన్ సర్కారు అవలంభించిన విధానాల వల్ల నేరస్థులు అమెరికా గడ్డపై స్వేచ్ఛగా తిరుగుతున్నారని విమర్శించారు. డల్లాస్ లో భారత సంతతికి చెందిన నాగమల్లయ్య దారుణ హత్యపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. నాగమల్లయ్యను చంపిన హంతకుడు యోర్డానిస్ కోబోస్ మార్టినెజ్ క్యూబా పౌరుడని, అమెరికాలోకి అక్రమంగా వచ్చాడని తెలిపారు. గతంలో చిన్న పిల్లలపై అఘాయిత్యం, వాహనాల దొంగతనం కేసులో మార్టినెజ్ ను పోలీసులు జైలుకు పంపించారని చెప్పారు.



## రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదు

**పాక్‌తో క్రికెట్ ఆడడంపై కెటిఆర్ విమర్శలు**

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** భారత రాజ్యాంగంపైన, సుప్రీంకోర్టుపైన బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ స్వాగతించడాన్ని బీజేపీ విమర్శిస్తోంది. బీజేపీది నకిలీ జాతీయవాదమని, తమది ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయ వాదమని స్పష్టంచేశారు. కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడిని సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అన్నారు. జాతీయవాదానికి, దురహంకార దేశభక్తికి మధ్య ఉన్న తేడాను తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని చెప్పారు.



## రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి ఆలయాల నిర్మాణం

**బ్రహ్మోత్సవాల్లో సిఫార్సు లేఖల దర్శనాలు రద్దు**


**24 చంద్రబాబు దంపతులు శ్రీవారికి పట్టువస్త్రాల సమర్పణ**

**ఇస్రో సహకారంతో భక్తుల సంఖ్యను గణనకు నిర్ణయం**

**టిటిడి పాలకమండలి పలు కీలక నిర్ణయాలు**

**23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ**

**తిరుమల, తెలంగాణ దిశ:** రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి ఆలయాలను నిర్మించాలని తితిదే ధర్మకర్తల మండలిలో నిర్ణయించారు. ఒక్కో అసెంబ్లీ స్థానంలో 6 ఆలయాల వరకు నిర్మిస్తామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. మతమార్పిడుల కట్టడికి శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయాలు నిర్మిస్తామన్నారు. ప్రధానంగా శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించినట్లు- తెలిపిన ఆయన.. తొలిసారిగా బ్రహ్మోత్సవాలను ఇస్రో పరిశీలించబోతున్నట్లు- చెప్పారు. ఈనెల 23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. 24 నుంచి అక్టోబరు 2 వరకు బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు- చేస్తున్నాం. ఈనెల 24న మీనలగ్నంలో ధ్వజారోహణం, అనంతరం సీఎం చంద్రబాబు దంపతులు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. పది రోజులపాటు సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈనెల 28న శ్రీవారి గరుడసేవకు 3 లక్షల మందికి పైగా వస్తారని అంచనా వేస్తున్నాం. చిన్నపిల్లలు తప్పిపోకుండా జియో ట్యాగింగ్ విధానం అమలు చేయబోతున్నాం అని బీఆర్ నాయుడు తెలిపారు. అంతకుముందు ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులతో కలిపి శ్రీవారి బ్రహ్మోత్సవాల..



## భూముల అమ్మకం.. ఆదాయ మార్గాలపై దృష్టి

**–రోజురోజుకు పెరుగుతున్న ఖర్చులతో పరేషాన్**

**– ఆదాయం సమకూర్చే రంగాలపై ప్రత్యేక ఫోకస్**

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** రాయదుర్గంలో భూమి అమ్మకానికి ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఎక్కడెక్కడ ఆస్తులు ఉన్నాయో గుర్తించి అమ్ముకోవడం పరిపాటిగా మారింది. గతంలో కెసిఆర్ ఇలాగే చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే చేస్తున్నారు. సంక్షేమం పేరిట దుబారాను ఆపితే కొంతయినా భారం తగ్గుతుంది. కానీ అలా చేయకండా ఉన్న భూములను తెగనమ్ముతున్నారు. కంచగచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడంతో అవి ఆగిపోయాయి. లేకుంటే ఈపాటికే ఫలహారంగా మారేవి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి, అమ్మకా లపైనే దృష్టి సారించారు. ఖర్చులు విపరీతంగా పెరగడం చూస్తున్నాం. ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో కాలేజీలు మూతపడ్డాయి. ఆరోగ్యశ్రీ చెల్లింపులపైనా విమర్శలు వస్తున్నాయి. అయితే భారంగా మారిన పథకాలపై సమీక్షలు చేయడం లేదు. కేవలం ఆదాయాలను ఎలా పెంచుకోవాలన్న దానిపైపే దృష్టి సారించారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే నిధులు అవసరం. దీంతో ఆదాయ వనరులను పెంచుకుని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా ప్రధానంగా కమర్షియ ల్ ట్యాక్స్, ఎక్సైజ్, గనులు, రిజిస్ట్రేషన్ల శాఖలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు.. ఆదాయ వనరుల సమీకరణ, లక్ష్యాలపై ఇటీవల కేబినెట్ సబ్ కమిటీ- సమావేశమైంది. లక్ష్య సాధనకు అన్ని శాఖలు పక్కా ప్రణాళికల తో ముందుకు సాగాలని సబ్ కమిటీ- అధికారులకు సూచించింది. ఔటర్ రింగురోడ్డు లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమల తరలింపునకు ప్రభుత్వం విధివిధానాలు రూపొందించే పనిలో నిమగ్నమైంది. కెసిఆర్ హయాంలో ఆజామాబాద్, నాచారం, ఉప్పల్ పారిశ్రామిక వాడలను తరలించి అక్కడ ఉన్న భూములను టెండర్ పెట్టాలని చూశారు.



## వివేకా హత్య కేసులో మళ్లీ దర్యాప్తు

**సిబిఐకి సుప్రీం ధర్మాసనం అనుమతి**

**ట్రయల్ కోర్టులో పిటిషన్ దాఖలుకు సునీతకు ఆదేశం**

న్యూఢిల్లీ:కాంగ్రెస్ మాజీ ఎంపీ, దివంగత నాయకుడు వైఎస్ వివేకా హత్య కేసు విచారణపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీబీఐ దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టులో తాజాగా మరో పిటిషన్ దాఖలు చేయాలని సునీతకు సుప్రీం ధర్మాసనం సూచించింది. రెండు వారాల్లో పిటిషన్ దాఖలు చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. పిటిషన్ దాఖలు చేసిన ఎనిమిది వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ట్రయల్ కోర్టును జస్టిస్ ఎంఎం సుందరేష్ ధర్మాసనం ఆదేశించింది. మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ధర్మాసనం ఆదేశించింది.

# రాయ దుర్గంలో పాస్ పోర్టు సేవా కేంద్రం ప్రారంభం

**- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి శ్రీధర్ బాబు**





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 16 (తెలంగాణ దిశ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం పాత ముంబాయి రోడ్డులో సిరి బిల్డింగ్‌లో 31 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన కొత్త పాస్ పోర్టు సేవా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి, డాక్టర్ కెజె శ్రీనివాస జాయింట్ సెక్రటరీ, సిపిఓ, రీజినల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ స్నేహజ, ఐ ఎఫ్ ఎస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పాస్‌పోర్ట్ అనేది భారతీయుల అంతర్జాతీయ గుర్తింపు పత్రం అని, అత్యవసర పరిస్థితుల్లో అవసరం ఏర్పడే ముందే యువత పాస్ పోర్ట్ తీసుకోవాలని సూచించారు. కొత్త భవనంలో రోజుకు 1000 స్లాట్లు అందుబాటులో ఉండడం వల్ల సేవల సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. ఈ కేంద్రం శేరిలింగంపల్లి ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలను అందించడంతో పాటు, అత్యవసర అవసరాల సమయంలో వేగవంతమైన సేవలు అందించేలా రూపుదిద్దుకుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో గత 11 ఏళ్లలో పాస్‌పోర్టు సేవలను దేశ ప్రజలకు చేరువ చేయడానికి అనేక సంస్కరణలు చేపట్టారని, 2014లో దేశవ్యాప్తంగా 110 పాస్‌పోర్టు సేవా కేంద్రాలుండగా, నేడు ఆ సంఖ్య 550కు పైగా పెరగడం ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగించిందని, పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియను సులభతరం చేసి వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. ఇంతకుముందు టోలీచౌకీ షేక్‌పేట్‌లోని ఆనంద్ సిలికాన్ చిప్ భవనంలో కొనసాగుతున్న పాస్‌పోర్టు సేవా కేంద్రాన్ని ఇప్పుడు రాయదుర్గం సిరి బిల్డింగ్‌లోకి మార్చారని అన్నారు. అత్యాధునిక సదుపాయాలతో మంగళవారం ప్రారంభమైన ఈ కేంద్రం ఇకపై పూర్తిస్థాయిలో ప్రజలకు అన్ని సేవలను అందిస్తుందని సంబంధిత అధికారులు స్పష్టం చేశారు.

# ప్రైవేట్, ఎయిడెడ్ విద్యా సంస్థల్లో స్పెషల్ టీచర్లను నియమించాలి

**- కలెక్టర్ రాధికా గుప్తాకు ఎన్ పిఆర్ డి మేడ్చల్ జిల్లా ప్రతినిధి బృందం వినతి**



**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 16, (తెలంగాణ దిశ) :**మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో స్పెషల్ టీచర్లను నియమించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పిఆర్ డి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకట్ కోరారు. జిల్లాలో ఉన్న ప్రయివేట్, ఎయిడెడ్ పాఠశాలలలో వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని అన్నారు. కోవిడ్ అనంతరం పిల్లల మానసిక స్థితిలో అనేక మార్పులు వస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా అటిజం, మేధోపరమైన వైకల్యం, సెరిబ్రాల్ పాల్సి, వినికిడి లోపం, అభ్యాస వైకల్యాలు, ప్రవర్తన, భావోద్వేగ వైకల్యం, ఇంద్రియ లోపాలు వంటి అనేక రకాల వైకల్యాలతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల ప్రవర్తనను అర్థం చేసుకునేందుకు వీలుగా పిల్లల వైద్యులు, డెవలప్ మెంట్ పీడియాట్రీషియన్స్, స్పీచ్, లాంగ్వేజీ థెరపిస్టులు, అక్యూపేషనల్ థెరపిస్టులు, బిహేవియర్ థెరపిస్టులు, కౌన్సిలర్లను నియమించాల్సిన అవసరం ఉందన్నారు.

2016 ఆర్ పిడబ్ల్యూడి చట్టంలోని సెక్షన్ 16 ప్రకారం ప్రభుత్వ అనుమతి పొందిన విద్యా సంస్థల్లో వైకల్యం కలిగిన విద్యార్థులకు విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వైకల్యం కలిగిన విద్యార్థుల పట్ల ఎలాంటి వివక్షత చూపకుండా సకలాంగులైన విద్యార్థులతో సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 2016 ఆర్ పిడబ్ల్యూడి చట్టం సెక్షన్ 17(ఎ) ప్రకారం పాఠశాలల్లో వైకల్యం కలిగిన విద్యార్థులను గుర్తించి, వారి ప్రత్యేక అవసరాలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు.

కానీ రాష్ట్రంలో ఎక్కడ కూడా ప్రయివేట్, ఎయిడెడ్ విద్యాసంస్థల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు చదువు చెప్పేందుకు స్పెషల్ టీచర్ లను నియమించడం లేదన్నారు. ఇప్పటికే అనేక పాఠశాలల్లో ఆటిజం, మానసిక వైకల్యం, సెరిబ్రల్ పాల్సి వంటి వైకల్యాలు కలిగిన విద్యార్థులకు అడ్మిషన్స్ తీసుకోవడానికి ప్రయివేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు నిరాకరిస్తున్నారని అన్నారు.

తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని ప్రభుత్వ అనుమతి పొందిన ప్రతి ప్రయివేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో స్పెషల్ టీచర్స్ లను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని, వైకల్యం కలిగిన విద్యార్థులు వినియోగించుకునే విధంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు, తరగతి గదులలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. విద్యా శాఖ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ రాధికా గుప్తా చర్యలు తీసుకుంటా హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు కె. చంద్రమోహన్, జె. మల్లేష్, కృష్ణా, నర్సింహ, రమేష్, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే బస్తీ బాట ధ్యేయం

**- నెమలి అనిల్ కుమార్**

**- బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా స్వామి వివేకానంద నగర్ కాలనీ లో పర్యటన**





**మల్లాపూర్, సెప్టెంబర్ 16, (తెలంగాణ దిశ) :**బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ లోని స్వామి వివేకానంద నగర్ కాలనీలో కాలనీ అధ్యక్షులు నెమలి రవికుమార్ తో కలిసి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఉన్నతాధికారులతో కలిసి మంగళవారం పర్యటించారు. కాలనీలో ప్రధాన సమస్యల గురించి తెలుసుకుని వివిధ మండలి అధికారులకు వినతి పత్రాలను అందజేసారు. కాలనీ పరిశుభ్రత మీద కాలనీ వాసులకు అవగాహనతో పాటు చెత్త నివారణకు కెమెరా, స్పీకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కాలనీలోని పరిసరాల పట్ల పరిశుభ్రంగా ఉండేలా చూసుకొనే బాధ్యత మనదే అని నెమలి అనిల్ కుమార్ అన్నారు. అలాగే బహిరంగంగా చెత్త వేయడాన్ని నివారించడానికి కెమెరాను మరియు స్పీకర్ ను కాలనీ అసోసియేషన్ కు అందచేశారు. రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఉన్న గత కొన్ని సంవత్సరాల నుండి ఇబ్బందిగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ఫ్యూజ్ బాక్స్ ను తొలగించి నూతన ఫ్యూజ్ బాక్స్ ను విద్యుత్ శాఖ అధికారుల సహకారం తో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ విద్యుత్ శాఖ ఎఈ నాగరాజ్, జిహెచ్ఎంసి సానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్, కాలనీ వాసులు పైళ్ల శ్రీనివాస్,అనిల్ జైన్, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజ్, రాజేష్, రాము విద్యుత్, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోధుమ కుంట హెవెన్ డౌన్ కాలనీలో డ్రైనేజీ పనులు ప్రారంభం



నాగారం మున్సిపల్ పరిధి గోధుమ కుంట హెవెన్ డౌన్ కాలనీలో డ్రైనేజీ పనులను కాంగ్రెస్ పార్టీ నాగారం అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి మంగళవారం ప్రారంభించారు. గోధుమ కుంట ఎక్స్ ఎంపిటిసి కిరణ్ జ్యోతి ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షులు చీర కుమార్, మాజీ వార్డు మెంబర్ చీర శేఖర్, కాలనీ అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్, జనరల్ సెక్రెటరీ వీరయ్య, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.


(నాగారం, తెలంగాణ దిశ)

# బదిలీపై వెళ్తున్న ఉద్యోగికి జర్నలిస్టుల ఘన సన్మానం



**జయశంకర్ భూపాలపల్లి, సెప్టెంబర్ 16, (తెలంగాణ దిశ) :** పౌర సంబంధాల శాఖలో గత మూడు సంవత్సరాలుగా జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్ గా విధులు నిర్వర్తిస్తున్న హనుమంత్ నాయక్ ఇటీవల హసన్ పర్తి మండలం దేవన్నపేటకు గ్రామ పాలన అధికారిగా బదిలీ అయ్యారు. సోమవారం భూపాలపల్లి జర్నలిస్టులు శాలువాకప్పి ఘనంగా సన్మానించి వారి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఎన్ యుజె(ఐ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ తడుక సుధాకర్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్, సంయుక్త కార్యదర్శులు కడపాక రవి,బొల్లపెల్లి జగన్, చంద్రమౌళి,హెచ్ 143 జిల్లా నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్టు పనుల్లో ముందడుగు




వరంగల్, : వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణ పనుల్లో భాగంలో రాష్ట్ర సర్కార్ మరో ముందడుగు వేసింది. ఈ నిర్మాణ ప్రాజెక్టులో భాగంగా అవసరమైన భూసేకరణకు రూ.205 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు ఉత్తర్వులను జారీ చేసింది. ఈ నిధులను ముఖ్యంగా భూసేకరణంతో పాటు ఇతర అనుమతుల కోసం ఖర్చు చేయనున్నారు. ఎయిర్‌పోర్టు పరిధిలో ఇప్పటికే 696 ఎకరాల భూమి ఉన్న సంగతి తెలిసిందే. అయితే బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు అభివృద్ధిలో భాగంగా మరో 253 ఎకరాల భూమి కావాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కోరుతోంది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం చాలా రోజులుగా కసరత్తు చేసింది. ఇందులో భాగంగా నక్కలపల్లి, గుంటూరుపల్లి, గాడిపల్లి గ్రామాలకు చెందిన 233 మంది రైతులకు సంబంధించిన భూములను గుర్తించింది. అదనంగా కోరిన 253 ఎకరాల భూమిలో రన్‌వే విస్తరణ కోసం టెర్మినల్ బిల్డింగ్, ఏటీసీ, నేవిగేషనల్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ఇన్‌స్టలేషన్ విభాగాల పనులు చేపట్టే అవకాశం ఉంది. ప్రభుత్వం తాజాగా ఇచ్చిన నిధులతో భూములు కోల్పోయిన రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేయనున్నారు. వరంగల్ లోని మామునూరు విమానాశ్రయం చాలా ఏళ్ల క్రితం మూసివేతకు గురైన విషయం తెలిసిందే. దాని పునరుద్ధించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఇప్పటికే ఈ విమానాశ్రయ పరిధిలో 696 ఎకరాల భూమి ఉండగా?. ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అదనంగా 253 ఎకరాలు అవసరమని మార్చి నెలలో గుర్తించింది. ఈ ప్రక్రియను కూడా శరవేగంగా పూర్తి చేసే దిశగా సర్కార్ అడుగులు వేసింది. అయితే పరిహారం విషయంలో రైతుల ఆందోళనల నేపథ్యంలో భూసేకరణ ప్రక్రియ కాస్త ఆలస్యమైంది. ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నిధులతో మిగతా భూసేకరణ ప్రక్రియ వేగవంతం కానుంది.

30 నెలల్లో టెర్మినల్స్, రన్వే విస్తరణ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు సమీపంలో ఉన్న ఈ విమానాశ్రయం పరిశ్రమల విస్తరణకు, రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి దోహదపడే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వరంగల్ విమానాశ్రయం రాకతో.. జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే అవకాశం ఉంది. అంతేకాకుండా ఉపాధి అవకాశాలు మెరగయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. మెరుగైన విమాన ప్రయాణ సౌకర్యాలు వాణిజ్యం, పర్యాటకాన్ని పెంచుతా యనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# రోడ్లపై గుంతలు పూడ్చాలని కోరుతూ ప్లకార్డులతో రోడ్డుపై బైఠాయించి నిరసన

## స్పందించి గుంతలను తాత్కాలికంగా పూడ్చి వేయించిన అధికారులు





రోడ్లపై గుంతలు పూడ్చాలని కోరుతూ ప్లకార్డులతో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం మల్లాపూర్ డివిజన్ మర్రిగూడ అశోక్ నగర్ మధ్యలో ఉన్న గుంతలను పూడ్చాలని కోరారు. గుంతల కారణంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా లాభం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు మొసలి శ్రీనివాస్ రెడ్డి, విక్టరీ జోష్, టీజేఎస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. సదరు ఆందోళనతో స్పందించిన అధికారులు తాత్కాలికంగా గుంతలను పూడ్చి వేశారు. - (మల్లాపూర్, తెలంగాణ దిశ)

# ఇక సైనికులకు బాడీ కెమెరాలు

శ్రీనగర్, : సరిహద్దుల్లో చొరబాటుదారుల ఆగడాలకు కేంద్రం టెక్నాలజీతో చెక్ పెట్టబోతోంది. జవాన్లకు బాడీ కెమెరాలు అందజేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. భారత్ సరిహద్దుల్లోకి వచ్చిన అక్రమ చొరబాటుదారులను వెనక్కి పంపించే క్రమంలో సాయుధ బలగాలపైనే తిరగబడుతూ దాడులు చేస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నిస్తున్న సరిహద్దు బలగాలు.. ఇటువంటి ఘటనలను ఆధారాలతో సహా చిత్రీకరించేందుకు ప్రయత్నాలు చేస్తుంది. దాంతో.. బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కార్యకలాపాలను మరింత మెరుగుపరిచేందుకు అధునాతన బాడీ-వోర్న్ కెమెరాలను సమకూర్చుకుంటోంది. ఈ కెమెరాలు జవాన్ల యూనిఫామ్‌లకు అమర్చబడి, సరిహద్దుల్లో జరిగే ప్రతి అంశాన్ని రికార్డు చేస్తాయి. దానిలో భాగంగానే.. భారత్-బంగ్లాదేశ్, పాక్ అంతర్జాతీయ సరిహద్దుల్లోని బీఎస్ఎఫ్ జవాన్లకు 5వేలకు పైగా శరీరానికి ధరించే కెమెరాలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ముఖ్యంగా.. బంగ్లాదేశ్, పాక్ సరిహద్దుల వెంట విధులు నిర్వర్తిస్తున్న బాఈ దళాలకు ఆయా బాడీ కెమెరాలను అందించనుంది. ఇప్పటికే 2,500 కెమెరాలను పంపిణీ చేయగా, మరో 2,500 కెమెరాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. వీటితోపాటు ఎంపిక చేసిన సరిహద్దు ఔట్ పోస్టుల్లోని సిబ్బందికి ఫింగర్‌ప్రింట్, ఐరిస్ స్కాన్ వంటి బయోమెట్రిక్ పరికరాలను అందించనున్నట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారుల నుంచి సేకరించిన ఈ సమాచారాన్ని ఫారినర్స్ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు అందజేయనుంది.

## సంపాదకీయం

# లే ఆఫ్స్ సీజన్

రప్పా.. రప్పా.. ఇటీవల చాలా ఫేమస్ అయిన డైలాగ్ ఇది. పుష్ప2 సినిమాలోని ఈ డైలాగ్ ఇటీవల రాజకీయాల్లో వాడుతున్నారు. ఇప్పుడు ఇదే డైలాగ్ ఐటీ కంపెనీలను కూడా తాకింది. ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విశ్వరూపం చూపిస్తూండటంతో ఐటీ రంగంలో అనిశ్చితి ప్రారంభమయింది. దిగ్గజాలు కూడా ఉద్యోగుల్ని భారీగా తొలగిస్తున్నాయి. ఏఐ రంగంలో నియామకాలు చేపడుతున్నాయి. లే ఆఫ్స్ చేయకుండా ఆపలేకపోతున్నామని సుందర్ పిచాయ్, సత్యనాదెళ్ల లాంటి వారు ఆవేదన చెందుతున్నారు. ఆ ప్రక్రియ ఇప్పుడు ఇండియాకూ పాకినట్లుగా కనిపిస్తోంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తన మ్యాన్ పవర్‌లో రెండు శాతాన్ని తగ్గించుకోవాలని నిర్ణయించుకుంది. దీంతో ఇండియా ఐటీ రంగంలోనూ లే ఆఫ్స్ భయం ప్రారంభమయింది.టీసీఎస్ లో ఆరు లక్షలకు మందికిపైగా ఉద్యోగులు ఉన్నారు. వీరిలో పన్నెండు వేల మందికి లేఆఫ్స్ ప్రకటించనుంది. ఇందకు ముందే టీసీఎస్ ఓ విధానపరమైన నిర్ణయం తీసుకుంది. అత్యధిక కాలం బెంచ్ పై ఉండే ఉద్యోగుల్ని పంపించేయాలని డిసైడ్ అయింది. బెంచ్ పై ఉండేవాళు .. తమ స్కిల్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్స్ చేసుకునే అవకాశం కంపెనీ ఇస్తుంది. దాని ప్రకారం అప్ డేట్ చేసుకుని ఏదో ఓ ప్రాజెక్టులో చేరిపోతే ఉద్యోగం ఉంటుంది. లేదంటే పోతుంది. ఇలా వారిని ఉద్యోగాల్లో ఉంచడానికి, ఉండటానికి అన్ని అవకాశాలు కల్పించిన తర్వాతనే లేఆఫ్స్ ప్రకటిస్తున్నారు కానీ.. వర్క్ లో ఉండగా.. మెయిల్స్ పంపడం లేదు.ప్రాజెక్టులు వస్తున్నప్పుడు ఐటీ కంపెనీలు.. బెంచ్ స్ట్రెంత్ నూ ఉంచుకుంటాయి. ఒకప్పుడు మ్యాన్ పవర్ అందుబాటు తక్కువగా ఉండేది. ఇప్పుడు ఓవర్ ఫ్లో అవుతోంది. పైగా ఆటోమేషన్ , ఏఐ సాంకేతికతలు రొటీన్ టాస్క్‌ల అవసరాన్ని తగ్గిస్తున్నాయి. ముఖ్యంగా మాన్యువల్ టెస్టింగ్ వంటి రోల్స్‌లో అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఇతర సంస్థలు కూడా ఇదే దారిలో నడిచే అవకాశం ఉందని ఇండస్ట్రీ నిపుణులు చెబుతున్నారు. ఇన్ఫోసిస్, విప్రో వంటి ఇతర ఐటీ సంస్థలు లాభదాయకతను కాపాడుకోవడానికి , క్లయింట్ డిమాండ్‌లకు అనుగుణంగా ఉండటానికి ఇలాంటి లేఆఫ్స్‌ను అనుసరించవచ్చని అంచనా. సైబర్‌సెక్యూరిటీ, డిజిటల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతికతలలో స్కిల్ గ్యాప్ కారణంగా ఈ లేఆఫ్స్ జరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు సీనియర్ ఉద్యోగులు, ముఖ్యంగా మిడిల్ మేనేజ్‌మెంట్‌లో ఉన్నవారు, కొత్త సాంకేతికతలకు అనుగుణంగా రీస్కిల్ చేసుకోవడంలో విఫలమవుతున్నారు. ఏఐ , ఆటోమేషన్ ఐటీ రంగాన్ని రీషేప్ చేస్తున్నాయి. ఇది రీస్కిల్లింగ్ , అప్‌స్కిల్లింగ్ అవసరాన్ని బలంగా చెబుతోంది. సంస్థలు హై-వాల్యూ సర్వీసెస్ , అధునాతన సాంకేతికతలపై దృష్టి సారిస్తున్నాయి. ఈ దిశగా ఉద్యోగులు దృష్టి పెట్టాల్సిందే. భారత ఐటీ రంగంలో అగ్రగామి సంస్థగా ఉన్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) సంస్థ అచ్చం ఈ డైలాగ్ తరహాలోనే ఉద్యోగులను ఊచకోత కోస్తోంది. 2025లో 12,261 ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది, ఇది దాని మొత్తం 6,13,069 మంది ఉద్యోగులలో 2%ని సూచిస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు, నైపుణ్య అసమానతలు ఈ లేఆఫ్‌లకు ప్రధాన కారణాలుగా సంస్థ చెబుతోంది. ఈ నిర్ణయం మిడిల్, సీనియర్ స్థాయి మేనేజర్‌లపై ఎక్కువ ప్రభావం చూపనుంది, ఇది ఐటీ రంగంలో ఉద్యోగ భద్రతపై ఆందోళనలను రేకెత్తిస్తోంది. టీసీఎస్ సీఈఓ కె.కృతివాసన్ ప్రకారం, 12,261 ఉద్యోగుల తొలగింపు నిర్ణయం అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు, ఏఐ ఆధారిత ఆపరేటింగ్ మోడల్‌లు, నైపుణ్య అసమానతల కారణంగా తీసుకోబడింది. కంపెనీ గతంలో ఉద్యోగుల శిక్షణ, రీస్కిల్లింగ్‌పై గణనీయమైన పెట్టుబడులు పెట్టినప్పటికీ, ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఈ చర్య అనివార్యమైందని పేర్కొన్నారు. ఈ లేఆఫ్‌లు ప్రధానంగా మిడిల్, సీనియర్ స్థాయి మేనేజర్‌లను లక్ష్యంగా చేసుకున్నాయి. వీరికి ఇప్పటికే ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందించబడింది. ఈ నిర్ణయం టీసీఎస్ యొక్క భవిష్యత్-సిద్ధమైన వ్యూహంలో భాగంగా, ఏఐ, కొత్త టెక్నాలజీలలో పెట్టుబడులను పెంచడానికి తీసుకున్న చర్యగా టీసీఎస్ పేర్కొంటోంది. కఠినమైన బెంచ్ పాలసీ ఈ లేఆఫ్‌లలో కీలక పాత్ర పోషించింది. కంపెనీ నిబంధనల ప్రకారం, ఉద్యోగులు ఏడాదిలో కనీసం 225 రోజులు ప్రాజెక్టులలో చురుకుగా పనిచేయాలి, బెంచ్‌పై (ప్రాజెక్టు లేని స్థితిలో) గరిష్టంగా 35 రోజులు మాత్రమే ఉండాలి. ఈ పాలసీని అమలు చేయడంలో విఫలమైన ఉద్యోగులను లేఆఫ్ పేరుతో తొలగిస్తోంది. ఈ విధానం ఉద్యోగులపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తోంది. కొంతమంది ఈ విషయంలో కోర్టును ఆశ్రయించారు. ఈ ఒత్తిడి, అనిశ్చితి ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. రంగంలో కొత్త నియామకాలు 2025లో 72% తగ్గాయి. ఇది ఉద్యోగ ఆకాంక్షులకు, ప్రస్తుత ఉద్యోగులకు సవాల్‌గా మారింది. టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి అగ్ర కంపెనీలు కొత్త రిక్రూట్‌మెంట్‌ను దాదాపు నిలిపివేసి, ఉన్న ఉద్యోగులను తగ్గించడంపై దృష్టి సారించాయి. ఈ పరిస్థితి ఐటీ నిపుణులలో ఆందోళనను పెంచుతోంది, ఎందుకంటే కొత్త అవకాశాలు లేకపోవడంతో పాటు ఉన్న ఉద్యోగాలు కూడా ఊడిపోతున్నాయి. ఈ తగ్గుదల కారణంగా, ఐటీ రంగం ఒకప్పుడు రంగుల ప్రపంచంగా భావించబడిన ఆకర్షణను కోల్పోతోంది. ఆధారిత ఆటోమేషన్, అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు టీసీఎస్ లేఆఫ్‌లకు ప్రధాన కారణంగా సీఈవో వెల్లడించారు. ఏఐ ఆపరేటింగ్ మోడల్స్ సంప్రదాయ ఐటీ రోల్స్‌ను తగ్గిస్తున్నాయి. క్లయింట్ డిమాండ్‌లో సంకోచం కంపెనీలను ఖర్చు తగ్గింపు చర్యలకు ఒత్తిడి చేస్తోంది. టీసీఎస్ ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి ఏఐ, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీలో పెట్టుబడులను పెంచుతోంది, కానీ ఆశించిన ఫలితాలు రావడం లేదని సీఈవో వెల్లడించారు. మరో వైపు సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీలో జరుగుతున్న పరిణామాల ప్రభావం కీలక రంగాలపై పడటం ఖాయంగా కనిపిస్తోంది. దక్షిణాదిలో యువత ఎక్కువగా అధిక ఆదాయం ఉన్నవారు సాఫ్ట్ వేర్ ఉద్యోగులే అవుతున్నారు. వారు పెట్టే ఖర్చులు, పెట్టుబడుల కారణంగానే చాలా రంగాల్లో దూకుడు కనిపిస్తోంది. ఇప్పుడు మెల్లగా సాఫ్ట్ వేర్ రంగంలో మార్పులు వస్తున్నాయి. ఈ క్రమంలో లే ఆఫ్స్ సీజన్ వచ్చేసింది. సాధారణంగా మాంద్యం వల్ల లే ఆఫ్స్ ప్రకటిస్తారు..కానీ ఇప్పుడు ఏఐ, ఆటోమేషన్ వల్ల తొలగింపులు జరుగుతున్నాయి. మాస్ లే ఆఫ్స్ కారణంగా ఉద్యోగుల్లో ఓ రకమైన భయం నెలకొంది. ఉద్యోగ భద్రత గండంగా మారడంతో దీర్ఘకాలిక పెట్టుబడులపై వారు వెనకడుగు వేసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇళ్ల కొనుగోలు వంటి వాటిపై ఆలోచిస్తారు. ఇప్పటికే ఐటీ కారిడార్ ఉన్న హైదరాబాద్ వెస్ట్ లో రియల్ ఎస్టేట్ పరిస్థితి మెరుగుపడలేదు. మార్కెట్ కు మించి లగ్జరీ ప్రాజెక్టులు నిర్మించేస్తున్నారన్న అభిప్రాయం ఉంది. ఇప్పుడు ఇంకా డిమాండ్ తగ్గనుం ది. సాఫ్ట్ వేర్ పరిశ్రమలో ఎంత పెద్దస్థాయిలో ఉన్నా.. సరే కాస్త ఆలోచి ద్దామనిఅనుకునేవారి సంఖ్య పెరుగుతుంది. ఇతర రంగాల వారిపై ఈ లేఆఫ్‌ల ప్రభావం ఎంత ఉంటుందన్నదానిపై అంచనాలు లేవు. అయితే రియల్ ఎస్టేట్ మందగిస్తే ఇతర రంగాల్లోనూ వ్యాపారాలు మందగిస్తా యి. ఇప్పుడు ఆర్థిక వ్యవస్థఅంతా ఒకదానితోఒకటి ముడిపడి ఉంటుంది. ఎక్కడ బలహీనమైనా పరిస్థితి తారుమారవుతుంది.

## హయత్ నగర్ సర్కిల్ లో..

# అక్రమ నిర్మాణాల జోరు





### - అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ఏసిపి, చైన్ మెన్లు
### - అధికారులకు, అక్రమ నిర్మాణాలే ఆదాయ వనరులు
### - టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహార శైలితో జిహెచ్ఎంసి ఆదాయానికి భారీ గండి

**ఎల్బీనగర్, సెప్టెంబర్ 16, (తెలంగాణ దిశ) :** అభివృద్ధి జరగాలంటే ఆదాయం కావాలి... కానీ అభివృద్ధి జరిగితే మాకేం వస్తుంది... మా జేబులు నిండితే చాలు... జిహెచ్ఎంసి కు ఆదాయం పెంచడం వల్ల మా కడుపు నిండదు కదా... ఇది ఎల్బీనగర్ జోనల్ హయత్ నగర్ సర్కిల్ అధికారుల తీరు. హయత్ నగర్ సర్కిల్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్న హయత్ నగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది మాత్రం తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఎంతైనా అధికారుల జేబులు నింపుకునే పనులలో పడిన హయత్ నగర్ సర్కిల్ అధికారులకు డిప్యూటీ కమిషనర్ కూడా అండగా ఉండడంతో రెండు చేతులా సంపాదిస్తున్నారు. ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరిగిన అక్కడికి వాలిపోయి అధికారులు అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోకుండా




మాకెంత ఇస్తావో చెప్పు లేదంటే చర్యలు తప్పవని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. డిప్యూటీ కమిషనర్, ఏసిపి కను సైగల్లో ఎక్కడ చూసినా హయత్ నగర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నాయి. ఇలాంటి అవినీతి అధికారుల కిందిస్థాయి సిబ్బంది పై చర్యలు తీసుకొని జిహెచ్ఎంసి ఆదాయం పెంచేందుకు సహకరించాల్సిన అధికారులు మాత్రం అందుకు భిన్నంగా జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. హయత్ నగర్ సర్కిల్ ఏసిపి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తను అవినీతి సామ్రాజ్యం పెంచి పోషిస్తున్నారని హయత్ నగర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణా లు జోరుగా సాగుతున్నాయని ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో ఏసిపి అవినీతి కను సందుల్లో నిర్మాణాలు కొనసాగుతునా న్నయని స్థానికులు ఆరోపిస్తు న్నారు. ఎల్బీనగర్ జోనల్ హయత్ నగర్ సర్కిల్ పరిధిలో నాగోల్ ఆర్టీవో ఆఫీస్ పక్కన మెయిన్ రోడ్డు లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం. హయత్ నగర్ సర్కిల్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే నోటీసులు ఇచ్చి అధికారులు సెటిల్మెంట్లు చేసుకుంటూ కోట్లు గడిస్తున్నారుననే ఆరోపణలు నిపిస్తున్నాయి. డిప్యూటీ కమిషనర్ ఏసిపి కనుసైగల్లో బారీ ఆక్రమ నిర్మాణాలు... హయత్ నగర్ సర్కిల్ లో ఆక్రమనిర్మాణా లను డిప్యూటీ కమిషనర్, ఏసిపి ప్రోత్సహి స్తూ ఒక్కో నిర్మాణం వద్ద రూ. లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారనే స్థానిక ప్రజల ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు టిపిఓ, చైన్ మెయిన్లు తమ వాటాలు పంచుకుంటున్నారని ఉన్నత అధికారులు కూడా ఇలా మామూళ్లకు అలవాటు పడడం వల్లనే ఆక్రమ నిర్మాణాలను కూల్చి వేయకుండా అందరూ కాపాడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో జిహెచ్ఎంసి కమిషనర్, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అధికారుల అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని స్థానిక మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగించాలి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16, (తెలంగాణ దిశ) :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఇందిరమ్మ ఫేస్ 3 సమీపంలో ని ప్రభుత్వ స్థలమైన 233 బై 15 లో ఇటీవల నిర్మిస్తున్న రెండు డూప్లెక్స్ ఇళ్ల నిర్మాణాలను వెంటనే తొలగించాలని బాచుపల్లి మండల సిపిఐ కార్యదర్శి పాల బిందెల శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర పూలే ప్రజా భవన్ లోని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మంగళవారం ఆయన ఈ విషయమై సంబంధిత డాక్యుమెంటేషన్, ఆధారాలతో అధికారులకు వివరించారు. సమీప ప్రైవేటు స్థలమైన 274 సర్వేనెంబర్ పత్రాలతో ప్రభుత్వ స్థలంలో విల్లాలునిర్మిస్తున్నారని ఆయన అధికారులకు వివరించారు. నిజాంపేట్ లో ప్రభుత్వ స్థలాలను ప్రైవేటు స్థలాలుగా డాక్యుమెంట్లు చూపిస్తూ కబ్జాలు చేయడం పరిపాటిగా మారిందని ఆయన అధికారులకు తెలిపారు. ప్రభుత్వ స్థలాలు కబ్జా విషయమై బాచుపల్లి మండల తాసిల్దార్ కు, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన వారు పట్టించుకోవడంలేదని అన్నారు. జరుగుతున్న కబ్జాలు అధికారుల సహకారంతోటే జరుగుతున్నాయని ఆయన




అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న డూప్లెక్స్ ఇళ్లను తక్షణమే తొలగించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు ఆశ యాదయ్య, పి. దస్తగిరి తదితరులు ఉన్నారు.

## ఎఫ్ఐసిటిఎస్ అంబాసడర్‌గా నాగేంద్ర పులు మాటి నియామకం

**హైదరాబాద్, సెప్టెంబర్ 16, (తెలంగాణ దిశ)** :ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్పోర్ట్, సినిమా అండ్ టెలివిజన్ (ఎఫ్ఐసిటిఎస్) ఇది ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ (ఐఓసి) ద్వారా ఒలింపిక్ ఉద్యమానికి సాంస్కృతిక సంస్థగా గుర్తింపు పొందింది. స్పోర్ట్స్ ఏషియా ఫౌండేషన్ ఛైర్మన్ నాగేంద్ర పులుమాటిని ఎఫ్ఐసిటిఎస్ అంబాసడర్‌గా నియమించింది. ఎఫ్ఐసిటిఎస్ ప్రపంచ వ్యాప్తంగా 125 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ, ఒలింపిజం, విద్య, క్రీడా సంస్కృతిని విస్తరిస్తోంది. ఈ నియామకం భారతదేశం యొక్క ఒలింపిక్ లక్ష్యాలకు బలాన్నిస్తూ యువతకు అంతర్జాతీయ వేదికల్లో మరిన్ని అవకాశాలు కల్పించనుంది.



## ఆదాయం తగ్గిందా..?

# లెక్కలు ఏం చెబుతున్నాయ్

**విజయవాడ, తెలంగాణ దిశ :** పాలనలో ఒక్కొక్కరిది ఒక్కో విధానం. కొందరు అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించడం ద్వారా ఆర్థిక లావాదేవీలు పెరిగి ప్రభుత్వ ఆదాయం పెంచుకోవాలని చూస్తారు. మరికొందరు నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా నగదును అందించి.. వారిలో ఆర్థిక అభివృద్ధి పెంచాలని చూస్తారు. తద్వారా వారికి కొనుగోలు శక్తి పెరిగి పనుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని భావిస్తారు. అయితే ఇందులో మొదటి అంశాన్ని ప్రస్తుత సీఎం చంద్రబాబు ఎంచుకున్నారు. రెండో మార్గాన్ని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేశారు. అయితే చంద్రబాబు ఆలోచనలు దూర దృష్టితో ఉంటాయి. భవిష్యత్తు తరాల ప్రయోజనాలు, వారికి ఉత్తమ ఉపాధితో పాటు ఉద్యోగాలు అందించేందుకు ప్రయత్ని స్తూ ఉంటారు. అందులో భాగమే ఐటీ రంగం. అయితే ఇక జగన్మోహ న్ రెడ్డి సంక్షేమ పథకాలను విపరీతంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో డబ్బుచలామని పెంచారు. తద్వారా ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచారు. అయితే ఇంత చేసిన ఏపీలో ఆర్థికాభివృద్ధి పెరగకపోవడం, ప్రభుత్వ ఆదాయం జరగకపోవడం ఆందోళన కలిగించే విషయం ఏపీలోకూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోయి కూడా ఏడాది అవుతోంది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సర మొదటి త్రైమాసి కంలో ఏపీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిందని జగన్ ఆరోపించారు. గణాంకాలతో సహా పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో ఉందని జగన్ అభిప్రాయపడ్డారు. అయితే జగన్ కంప్ట్రోల్ అండ్ ఆడిటర్ జనరల్ కాగ్ నివేదికలతో సహా వెల్లడించడం విశేషం. ఇదేనా సంపద పెంచడం అంటూ జగన్మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దీంతో ఇది వైరల్ అంశంగా మారింది. గత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంతో పోల్చితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం లో.. రాష్ట్ర సొంత ఆదాయం కేవలం 3.47% మాత్రమే. కేంద్రం నుంచి వచ్చిన నిధులు అన్నీ కలిపి చూస్తే ప్రభుత్వ ఆదాయంలో మొత్తం 6.14% వృద్ధి మాత్రమే ఉంది. అదే సమయంలో రాష్ట్ర హక్కులు ఏకంగా 15.61 శాతం పెరగడం దారుణం. దీనిని ఉదహరిస్తూ చెప్పారు జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రంలో సంపద సృష్టి, ఆదాయం పెంపొందించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అయితే కూటమి పెద్దలు బాగానే కష్టపడుతున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చేలా ఉన్నాయి. మరోవైపు పింఛన్ల లబ్ధిదారుల కు వెయ్యి రూపాయల పెంచి అందిస్తున్నారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నిర్మాణం జరుగుతుంది. పెద్ద ఎత్తున మౌలిక వసతుల కల్పన జరుగుతోంది. అయినా సరే ప్రభుత్వానికి నేరుగా ఆశించిన స్థాయిలో ఆదాయం రాకపోవడం ఏమిటి అనేది చర్చ. సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు అప్పుల మీద ఆధారపడడం ఏమిటనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మిగులుతోంది. ఇంత పెద్ద పరిశ్రమలు వస్తున్నాయి. పెట్టుబడులు వస్తున్నాయి. కానీ పనుల రూపంలో ఆదాయం పెరగడం ఏమిటి అనేది ఒక రకమైన ప్రశ్న. అయితే చంద్రబాబుఆలోచనలన్నీ భవిష్యత్తు తరాలను ఆలోచించుకొని ఉంటాయి. అయితే ఆ ఆలోచనల ఫలితాలు రావడానికి చాలా సమయం పడుతుంది. 1995లో అధికారం చేపట్టారు చంద్రబాబు. అప్పటినుంచి 2004 వరకు ఐటీ పరిశ్రమలపై ఎక్కువగా దృష్టి పెట్టారు. రసాయన రంగానికి ప్రోత్సాహం అందించారు. కానీ వాటి ఫలితాలు 2004 తర్వాత వచ్చాయి. అప్పటికే చంద్రబాబు అధికారానికి దూరమయ్యారు. రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. 2014లో అధికారంలోకి వచ్చారు చంద్రబాబు. ఆ సమయంలో అనంతపురం జిల్లాకు కియో పరిశ్రమలను తెప్పించారు. కానీ ఆ పరిశ్రమ ఉత్పత్తులను ప్రారంభించింది 2019 తర్వాత. ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు ప్రభుత్వానికి ఆదాయం కూడా అప్పటినుంచి ప్రారంభం అయింది. అంటే ముందు ప్రభుత్వాలు చేసిన ఫలితాలు తర్వాత ప్రభుత్వాలు అనుభవిస్తాయన్నమాట. అయితే ఈ విషయంలో చంద్రబాబు ముందు చూపు.. తరువాత ప్రభుత్వాలకు ఎంతో మేలు చేశాయి. ప్రస్తుతం రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తుండడం వాస్తవం. ప్రపంచ దిగ్గజ సంస్థలు సైతం వస్తుండడం నిజం. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయడం కూడా అంతే వాస్తవం. అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభం కావడం కూడా నిజం. అయితే ఇవి సన్నాహాల్లో మాత్రమే ఉన్నాయి. ఇంకా పూర్తిస్థాయిలో పనులు ప్రారంభం కాలేదు. ప్రారంభమైన మరుక్షణం నుంచి పన్నుల రూపంలో ఆదాయం పెరుగుతుంది. నిర్మాణ రంగంలో ఉత్పత్తులపై వచ్చే పన్నులు పెరుగుతాయి. తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్నారు సీఎం చంద్రబాబు. అక్కడ స్థిరపడిన చాలామంది ప్రవాస ఆంధ్రులు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అయితే అలా ఒప్పుకున్న వెంటనే ఏపీ ప్రభుత్వానికి ఆదాయం పెరగదు. పెట్టుబడులు పెట్టి ఉత్పత్తులు ప్రారంభించిన తర్వాతే ప్రభుత్వానికి ఆదాయం సమకూరేది. అయితే ఇప్పుడు ఏపీ ఆర్థిక పరిస్థితి మరింతగా ముందుకు కదలక పోవడానికి ఆదాయం సమకూరకపోవడమే కారణం. కానీ జగన్మోహన్ రెడ్డి సైతం అభివృద్ధి పనులు చేపట్టలేదు. పరిశ్రమలను తెప్పించలేదు. కానీ ముందు ప్రభుత్వం చేసిన పనులు ఫలితాలు.. తరువాత ప్రభుత్వంగా జగన్ దక్కించుకున్నారు. ఇప్పుడు కూడా అదే జరిగింది. జగన్ సర్కార్ చర్యలు పుణ్యమా అని ప్రస్తుత ప్రభుత్వానికి ఆదాయం తగ్గినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# రోజూ ఉదయం పరగడుపునే కలబంద రసాన్ని తాగి చూడండి..

మన చుట్టూ ప్రకృతిలో అనేక రకాల మొక్కలు ఉంటాయి. వాటిల్లో ఔషధ గుణాలు ఉండే మొక్కలు చాలానే ఉన్నాయి. అలాంటి మొక్కల్లో కలబంద కూడా ఒకటి. కలబంద ఆకుల్లో ఉండే గుజ్జును సౌందర్య సాధన ఉత్పత్తుల్లో ఉపయోగిస్తారు. అయితే కలబంద ఆకుల గుజ్జుతో తయారు చేసే కలబంద రసాన్ని మనం తాగవచ్చు. దీన్ని రోజూ ఉదయం తాగాల్సి ఉంటుంది. ఈ రసాన్ని తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కలబంద రసాన్ని సేవిస్తే పలు వ్యాధులు నయమవుతాయని అంటున్నారు. ఈ రసంలో అమైలేజ్, లైపేజ్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి కొవ్వులు, పిండి పదార్థాలను జీర్ణం చేయడంలో సహాయం చేస్తాయి. దీంతో తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి ఏర్పడదు. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. **అల్సర్లకు ఔషధం..:** కలబందలో సహజసిద్ధమైన లాక్సేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ రసాన్ని తాగితే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. కలబంద రసంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. కనుక పేగులు, జీర్ణాశయంలో వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ రసాన్ని సేవిస్తుంటే ఇరిటబుల్ బౌల్ సింద్రోమ్ (ఐబీఎస్) అనే సమస్య తగ్గుతుంది. అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే అల్సర్లు నయమవుతాయి. కలబంద రసం సహజసిద్ధమైన డిటాక్సిఫైర్ గా పనిచేస్తుంది. ఈ రసాన్ని తాగితే శరీరంలో ఉన్న వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. దీంతో శరీరం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. ముఖ్యంగా లివర్, కిడ్నీలు క్లీన్ అవుతాయి. శరీర భాగాలు ఆరోగ్యంగా ఉంటాయి. రక్తాన్ని శుద్ధి చేసేందుకు కూడా కలబంద రసం పనిచేస్తుంది. **రోగ నిరోధక శక్తికి..:** కలబంద రసంలో పాలీ శాకరైడ్స్ ఉంటాయి. ఇవి తెల్ల రక్త కణాలను ఉత్పత్తి చేస్తాయి. దీంతో శరీరం బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాడుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కలబంద రసంలో విటమిన్ సి కూడా అధికంగానే ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఈ రసంలో ఉండే జింక్ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కలబంద రసం సేవిస్తుంటే ఎలాంటి రోగాలు రాకుండా ఉంటాయి. కలబంద రసం చర్మానికి, జుట్టుకు కూడా మేలు చేస్తుంది. ఇందులో విటమిన్లు ఎ, సి, ఇ ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మానికి తేమ లభించేలా చేస్తాయి. దీంతో చర్మం పొడిబారకుండా ఉంటుంది. పొడి చర్మం ఉన్నవారికి ఈ రసం మేలు చేస్తుంది. ఈ రసంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి కనుక చర్మంపై వచ్చే వాపులు తగ్గిపోతాయి. **శిరోజాల ఆరోగ్యానికి..:** కలబంద రసాన్ని తాగుతుంటే శిరోజాలకు బలం చేకూరుతుంది. శిరోజాలు ఒత్తుగా పెరుగుతాయి, దృఢంగా మారుతాయి. ఈ రసం తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు ఈ రసాన్ని రోజూ తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. షుగర్ ఉన్నవారు ఈ రసాన్ని తాగితే షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఇలా కలబంద రసం మనకు ఎంతగానో మేలు చేస్తుంది. అయితే దీన్ని 15 నుంచి 20 ఎంఎల్ కన్నా ఎక్కువ మోతాదులో తాగకూడదు. కొందరికి అలర్జీలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు ఈ రసాన్ని తాగకపోవడమే మంచిది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నారులు కూడా ఈ రసాన్ని తాగకూడదు.

# అమెరికా వీసాకు ఇంటర్వ్యూ కష్టాలు..


## సెప్టెంబర్ 2 నుంచి కొత్త రూల్స్




న్యూఢిల్లీ: అమెరికాకు విదేశీయుల రాకను నిరుత్సాహపరుస్తున్న ఆ దేశ పాలకులు అందులో భాగంగా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేశారు. దీంతో అమెరికాకు విద్య, ఉపాధి కోసం వెళ్లాలనుకునేవారే కాకుండా పర్యాటకులు కూడా ప్రభావితం కానున్నారు. ఈ నిబంధనలు వచ్చే సెప్టెంబర్ 2 నుంచి అమలులోకి రానున్నాయి. నాన్ ఇమిగ్రెంట్ (వలసదారుడు కానివారు) వీసా దరఖాస్తుల కోసం అమెరికా విదేశాంగ శాఖ కఠిన నిబంధనలను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిబంధనల ప్రకారం వీసా కోసం దరఖాస్తు చేసుకొనేవారు ఎవరైనా సరే వ్యక్తిగతంగా ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సి ఉంటుంది. ఇంతకుముందు 14 ఏండ్లలోపు బాలలకు, 79 ఏండ్లు దాటిన వృద్ధులకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఉండేది. అమెరికా తీసుకొచ్చిన వీసా నిబంధనల్లో మార్పులు భారతీయులపైనే అధిక ప్రభావం చూపనున్నాయి. బిజినెస్/పర్యాటకులు, బాలలు, వృద్ధులు కూడా వ్యక్తిగతంగా ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉండటంతో కాన్సులేట్ కార్యాలయాల వద్ద వేచి ఉండే గడువు భారీగా పెరుగుతుంది. కాలేజీ అడ్మిషన్లు లేదా సెలవుల వంటి పీక్ సీజన్‌లో ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. ఇంతకుముందు విద్యార్థుల్లో కొందరికి డ్రాప్-బాక్స్ ప్రాతిపదికన ఇంటర్వ్యూలకు మినహాయింపు ఉండేది.

# వెన్ను నొప్పికి ఇంటి చిట్కా..

## తలదిండు లేకుండా ఆ యాంగిల్లో పడుకుంటే చాలు..



ప్రస్తుతం అనేకమందిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యల్లో వెన్నునొప్పి ఒకటి. చాలామంది బయటకు చెప్పుకోరు కానీ.. ఇదొక సైలెంట్ కిల్లర్‌లా విస్తరిస్తోందని నిపుణులు చెబుతున్నారు. నిశ్చల జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులు, కాల్షియం, విటమిన్ల లోపం వంటివి ఇందుకు కారణం అవుతున్నాయి. సమస్య చిన్నదిగానే అనిపించినా ఆస్పత్రులకు వెళ్తే.. దాని తీవ్రతను బట్టి వేలల్లో ఖర్చు అవుతుంది. అయితే అలాంటి రిస్క్ లేకుండా ఇంటిలోనే పాటించదగ్గ చిట్కాలతో వెన్ను నొప్పిని తగ్గించుకోవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అదెలాగో చూద్దాం.చాలామందికి తలకింద దిండు వేసుకొని పడుకునే అలవాటు ఉంటుంది. ఒకవేళ మీరు వెన్ను నొప్పి తో ఇబ్బంది పడుతుంటే గనుక దిండు వేసుకోకుండా పడుకుంటే ఐదారు రోజుల్లో తగ్గిపోయేఅవకాశం ఉందంటున్నారు హెల్త్ అండ్ ఫిట్‌నెస్ నిపుణులు. ముఖ్యంగా బోర్లా పడుకునేవారికి ఈ చిట్కా అద్భుతంగా పనిచేస్తుంది. ఎందుకంటే.. దిండు లేకుండా పడుకోవడం వల్ల మెడ, వెన్నెముకపై ఒత్తిడి తగ్గుతుంది. ఈ యాంగిల్ మెడను అసహజ కోణాలలో ఉంచకుండా నిరోధిస్తుంది. దీనివల్ల వెన్నెముక రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుంది. అంతేకాకుండా మెడ, వెన్నెముక నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే దిండులేకుండా పడుకోవడం ఒక్కటే అన్ని వేళలా పరిష్కారం కాకపోవచ్చు. బోర్లా పడుకునే అలవాటు ఉన్నవారికి మాత్రం ఇది చక్కగా పనిచేస్తుంది. పక్కమీద, వెల్లకిలా పడుకునేవారికి సౌకర్యంగా అనిపించకపోవచ్చు. అలాంటప్పుడు తల, మెడ, వీపు భాగాలను సమాంతరంగా ఉంచే తక్కువ ఎత్తు కలిగిన సన్నని దిండును ఉపయోగించడం ఉత్తమం.

# వేళ్ల మధ్య దురద, పగుళ్లు ఇలా పోగొట్టుకోండి..



వర్షాకాలం వచ్చిందంటే చాలు, వాతావరణంలో తేమ పెరిగి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. వీటిలో సాధారణంగా కనిపించే ఒక సమస్య కాలి వేళ్ళ మధ్య ఫంగల్ ఇన్ఫెక్షన్ లేదా పాదం పగు ళ్లు. దీనివల్ల చాలాసార్లు కాలి వేళ్ళ మధ్య విపరీతమైన దురద వస్తుంది, చర్మం పగులుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందడానికి కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తే చాలు.

ఆవాల నూనె, వెల్లుల్లి : 2-3 వెల్లుల్లి రెబ్బలను ఆవాల నూనెలో వేసి వేడి చేయాలి. చల్లారిన తర్వాత ఈ నూనెను కాలి వేళ్ళ మధ్య రాయాలి. ఆవాలు, వెల్లుల్లిలో ఉండే యాంటీ-ఫంగల్, యాంటీ-బ్యాక్టీరియల్ గుణాలు పగుళ్లను, ఇన్‌ఫెక్షన్లను వేగంగా నయం చేస్తాయి. ఈ పద్ధతిని సాధారణంగా చాలా మంది ఉపయోగిస్తారు.

రావి చెట్టు బెరడు నీరు : రావిచెట్టు ఎండుబెరడునునీటిలో మరిగించాలి. ఆ గోరువెచ్చని నీటితో రోజుకు రెండుసార్లు 10-15 నిమిషాల పాటు పాదాలను కడగాలి. రావి బెరడులో యాంటీసెప్టిక్ గుణాలు ఉంటాయి, ఇవి గాయాలను, ఇన్‌ఫెక్షన్లను వేగంగా నయం చేస్తాయి.

పసుపు, కొబ్బరి నూనె : 1 చెంచా పసుపులో కొద్దిగా కొబ్బరి నూనె కలిపి పేస్ట్‌గా చేసి, పగుళ్లు లేదా ఇన్‌ఫెక్షన్ ఉన్న చోట రోజుకు రెండుసార్లు రాయాలి. పసుపు ఇన్‌ఫెక్షన్లను తొలగిస్తుంది కొబ్బరి నూనె తేమను అందించి చర్మం పొడిగా మారకుండా చూస్తుంది.వేప ఆకుల మరిగించిన నీరు : 10-15 వేప ఆకులను నీటిలో మరిగించి, ఆ నీటితో రోజుకు రెండుసార్లు పాదాలను కడగాలి. వేపకు శక్తివంతమైన యాంటీబ్యాక్టీరియల్, యాంటీఫంగల్ గుణాలు ఉన్నాయి, ఇవి చర్మ సమస్యలను దూరం చేయడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి.

# పుట్టగొడుగుల్లో పోషకాలు పుష్కలం




ఈ సీజన్‌లో సహజసిద్ధంగా లభించే పుట్టగొడుగుల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పుట్టగొడుగుల్లో సెలీనియం, విటమిన్ సి, కోలిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. యాంటీ ఆక్సిడెంట్లతో పాటు, పుట్టగొడుగుల్లో ప్రోటీన్, బి-కాంప్లెక్స్ విటమిన్లు, ఫైబర్ కూడా ఉంటాయి. ఈ పోషకాలన్నీ కలిసి కణం, కణజాల నష్టాన్ని నిరోధించడంలో సహాయ పడతాయి. రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తాయి. ఇందులో ఉండే విటమిన్ డి ఎముకలు, కీళ్ల సమస్యల పరిష్కారానికి దోహదపడుతుంది. పుట్టగొడుగుల్లో ఎర్గోస్టెరాల్ అనే 'ప్రోవిటమిన్' ఉంటుంది. ఇవి సూర్యరశ్మికి గురైన తర్వాతవిటమిన్ డిగా మారుతుంది. విటమిన్ డి సాంద్రతను పెంచడంలో ఇది సహాయపడుతుంది. పుట్టగొడుగుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, బి-కాంప్లెక్స్ విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. బీటా-గ్లూకాన్ అనేది పుట్టగొడుగుల్లో సాధారణంగా కనిపించే ఒక కరిగే ఫైబర్. ఈ కరిగే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పుట్టగొడుగుల్లో గ్లూటాతియోన్, విటమిన్ సి, సెలీనియం వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మంపై ముడతలు రాకుండా సహాయపడతాయి.

# పోలవరం నిర్వాసితుల పరిస్థితి దారుణం

## ఏటా హామీలే తప్ప ఆదుకునే ప్రయత్నం లేదు

## వరదలు ముంచెత్తినా పట్టింపు లేని పాలకులు



ఏలూరు: ఉమ్మడి ఎపిలో పోలవరం మొదలయినా, రాష్ట్రం విడివడి 12 ఏళ్లు దాటినా పోలవం నేటికీ కలగానే మగిలింది. పాలకుల చిత్తశుద్ధి లోపం, అవినీతి, కాంట్రాక్ట్ సంస్థల మోసాల కారణంగా పోలవరం నిర్మాణ కాలం పెరుగుతూనే ఉంది. ఇప్పుడు 2027 నాటికి పూర్తి చేస్తామని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రకటించింది. జగన్ ఐదేళ్ల కాలంలో దానితో ఆడుకున్నారు. ఇకపోతే దశాబ్దాలుగా పోలవరం ప్రాజెక్టు అనేక పార్టీలకు ఎన్నికల హామీగా ఉంటోంది. గత ప్రభుత్వం కూడా 2019 నాటికే ప్రాజెక్టు పూర్తి చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పింది. కానీ దానికి తగ్గట్టుగా పనులు చేయలేకపోయింది. ఐదేళ్లు దాటిన వైసిపి ప్రభుత్వం కూడా హామీని నిలబెట్టుకోలేదు. 2021 నాటికే పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లిస్తామని చెప్పినా నెరవేరలేదు. కానీ ఇప్పుడు దానిని మరో ఏడాదికి పొడిగించింది. ఓ దశలో ఎప్పటికిపూర్తవుతుందో అన్న సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పునరావాస ప్యాకేజీ పెద్ద సమస్యగా మారింది. వీరికి పరిహారం ఇస్తే ఖాళీ చేయడానికి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు సిద్ధంగా ఉన్నారు. ప్యాకేజీ ఇవ్వకుండా ఖాళీ చేయకూడదని ఎ.పి హైకోర్టు కూడా ఆదేశించింది. మొత్తంగా పోలవరం ప్రాజెక్టు వ్యవహారం పెద్ద ప్రహసనంగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపు కోవడానికి యత్నిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానిని నిలదీసి, నిధులు రాబట్టడంలో విఫలమవుతోంది. బాధితులు మాత్రం నిలువు నీళ్లలో, ఇప్పుడు వరదల సమయంలో చీకట్లో కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సంగతి ఆ తర్వాత ప్రస్తుతం వరదల సమయంలో సహాయక చర్యలు చేపడదామనే ఆలోచన కూడా ప్రభుత్వాలకు రావడం లేదు. దీంతో కొద్దిపాటి వరదలకే ఊళ్లన్నీ జలమయమవుతున్నాయి. కాఫర్ డ్యామ్ మూసేశాక బ్యాక్ వాటర్ మూలంగా వంద గ్రామాలు జలదిగ్బంధంలో ఇరుక్కుంటున్నాయి. మాట తప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు మూలంగా మన్యం వాసులు బాధితులుగా మిగిలారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు సహా అందరూ నానా ఇబ్బందులు పడుతున్నారు. సహజంగా జులై మధ్య నుంచి ఆగస్టు ఆఖరు వరకూ గోదావరికి ఉధృతంగా వరద తాకిడి ఉంటుంది. ఈసారి సీజన్ ప్రారంభంలోనే వరదల ప్రభావం కనిపిస్తోంది. ఇది రాబోయే నెల రోజుల పాటు మరింత తీవ్రంగా ఉండే ప్రమాదం ఉంది. అదే జరిగితే నిర్వాసితులు అనేక అవస్థలు పడాల్సి వస్తుంది. గతంలో గోదావరికి పెద్ద వరదలన్నీ ఆగస్టులోనే వచ్చాయి. కాబట్టి వచ్చే నెల పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అత్యంత కష్టకాలం. ఇప్పటికే అవకాశం ఉన్నవారంతా ఒడ్డుకు చేరారు. కానీ గిరిజనలకు మాత్రం కాలనీలు సిద్ధం చేయక, ప్యాకేజీ అందక వరదల్లోనే గడపాల్సిన దుస్థితి దాపురించింది. ఇప్పుడు వరదల్లో వారికి రవాణా సదుపాయాలు కూడా లేవు. నిత్యావసర సరుకులు కూడా అందుబాటులో ఉంచలేదు. గత ఏడాది ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ఏర్పడిన సమస్యలపై ముంపు బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో అధికారులు తప్పిదాన్ని అంగీకరించారు. ఈసారి కూడా గత ఏడాది అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్నట్టు లేదు. ఉద్దేశ పూర్వకంగానే ఇలా వ్యవహరిస్తున్నారు. ఆహార పదార్థాలు, కిరోసిన్ వంటివి అందుబాటులో ఉంచడం మీద శ్రద్ధ పెట్టడంలేదు. ఇప్పటికైనా యంత్రాంగం కదలాలి. నిర్వాసితులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలి. పడవలు ఏర్పాటు చేసి రవాణా సదుపాయం కల్పించాలి. వరద సహాయక చర్యలు సమగ్రంగా చేపట్టాలి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పునరావాస ప్యాకేజీ అమలుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. దానికి భిన్నంగా సాగితే పోలవరం నిర్వాసితుల ఆగ్రహాన్ని ప్రభుత్వం చవిచూడాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం జాతీయ హోదా ఉన్న ప్రాజెక్టుని నిర్మాణ వ్యయంపై పరిమితులు విధించడం మానుకోవాలి. గత కొన్నేళ్లుగా వరద బాధలను, నిర్వాసితులను ఆదుకోవాల్సిన అవసరం గురించి మొత్తుకుంటున్నా పాలకులు మిన్నకున్నారు. చట్టాన్ని ప్రభుత్వమే యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ రాష్ట్ర ప్రజల అవసరాల కోసం సర్వం వదిలిపోతున్న వారి జీవితాలతో ఆడుకుంటున్నట్టు కనిపిస్తోంది.

# పోలీసులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు




పెద్దపల్లి: సుల్తానాబాద్ మండలం రేగడిమద్దికుంటకు చెందిన ఎరుకొండ వినోద్‌ను సుల్తానాబాద్ సీఐ, ఎస్ఐ అకారణంగా కొట్టారని అతని తల్లి ఏరుకొండ సరోజన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేశారు.

అనంతరం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వినోద్ భార్య హర్షిత, కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడారు. భూమి గెట్ల వివాదంలో పోలీసులు వినోద్ ను తీసుకెళ్ళి తీవ్రంగా కొట్టారని విలపించారు. విచక్షణ రహితంగా వినోద్ ను కొట్టిన సుల్తానాబాద్ సీఐ, ఎస్ఐ పై చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని వారు కోరారు.

# సానుకూల దృక్పథం ఆరోగ్యానికి శ్రీరామరక్ష

తిరుమల, : పాజిటివ్ థింకింగ్..అంటే సానుకూల దృక్పథం అని అర్థం. అంటే మనం ఎల్లవేళలా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలి. దీనిని అలవాటు చేసుకోవాలి. అప్పుడు ఆరోగ్యం మన ఆధీనంలో ఉంటుంది. మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరిం చారు.రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని సూచించారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరం లోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. .మన శరీరం లోకి వెళ్లిన నీరు 4 గంటల్లో బయటికి వెళ్లిపోవాలి, లేకపోతే జబ్బులు తప్పవు. మన శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగగ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం.అందుకే ఋషులు అంటారు... 'మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటున్న మూర్ఖులం... నిజానికి మనం రోజూ కొద్దీ కొద్దీగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్టా? పెరిగినట్టా?... మనం ప్రతి రోజూ...నెగెటివ్ ఎనర్జీలతో కొద్ది కొద్దిగా మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి.

# రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముందడుగు వేసిన, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పెద్దవంగర, తెలంగాణ దిశ :** పెద్దవంగర మండలంలోని వడ్డేకోతపల్లి గ్రామంలో సాగునీటి సమస్యను పరిష్కరిం చేందుకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తన స్వంత ఖర్చులతో కెనాల్ క్లినింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజల నుంచి వచ్చిన వినతులకు సానుకూలంగా పరిగణనలోకి తీసుకుని, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రత్యేకంగా వడ్డేకోతపల్లి గ్రామానికి చేరుకుని కెనాల్ క్లినింగ్ పనులకు కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. వడ్డేకోతపల్లి కెనాల్ నుంచి చిన్న చెరువు వరకు సాగు నీరు దిగలేని పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, మురుగు, మట్టి, చెత్త తొలగించి కాలువను

శుభ్రపరచే పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, రైతుల సమస్యలే నా సమస్యలు, ప్రభుత్వ సహాయం ఆలస్యం అయినా, ప్రజాప్రతినిధిగా నా బాధ్యత నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాను. కేవలం అధికారికంగా కాకుండా, వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుని ఈ పనులు చేపట్టాను, అని పేర్కొన్నారు.. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్య లపై ఎమ్మెల్యే గారి స్పందన, ప్రజల పట్ల గల బాధ్యతాయుత వైఖరి యశస్విని రెడ్డి గారి నాయకత్వానికి అద్దంపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజలకు సేవ చేయడంమే మా నైతిక బాధ్యత, అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మరణించిన వారి కుటుంబానికి పరామర్శ




**జమ్మికుంట, తెలంగాణ దిశ :** ఇటీవల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి యామ రవీందర్, తండ్రి యామ నర్సయ్య, మరణించగా రోజున శాయంపేట గ్రామంలో వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, నాయకులు జవ్వాజి కుమారస్వామి, యువజన విభాగం కన్వీనర్ అన్నం ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూడెడ్ల కుమారస్వామి, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి ఆరే రమేష్ రెడ్డి, నాయకులు గురుకుంట్ల రాజీరు, విష్ణు, మహేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# సరొగసీ - సమస్యలు

మాతృత్వంలోని మధురిమ సెంటిమెంట్‌ను సొమ్ము చేసుకునేందుకు వీధికో ఫెర్టిలిటీ సెంటర్ వెలుస్తున్నది. ఆలస్యంగా పెండ్లిళ్లు కావడం, కాలుష్యం, జీవనశైలి ఇబ్బందులు, రకరకాల అనారోగ్య సమస్యల కారణంగా సహజ పద్ధతిలో గర్భం దాల్చడంలో సమస్యలున్నవారికి ఐవీఎఫ్, ఐయూఐ వంటి ప్రక్రియల ద్వారా మాతృత్వ భాగ్యాన్ని కలిగిస్తారు. కచ్చితమైన లెక్కలు తెలుసుకోవడం సాధ్యం కానప్పటికీ ఈ మార్కెట్ విలువ ఒక అంచనా ప్రకారం రూ.6,000 కోట్ల నుంచి రూ.25 వేల కోట్ల మధ్యన ఉంటుంది. ఈ ఫెర్టిలిటీ సెంటర్లలో ఇటీవలి కాలంలో సరొగసీ అనే మరో ప్రక్రియ వచ్చిచేరింది. దీనిని తెలుగులో 'అద్దె గర్భం' అంటున్నారు. మాతృత్వాన్ని బూటకంగా మార్చేసేది సరొగసీ అయితే, ఫెర్టిలిటీ సెంటర్లు ధనాశతో ఏకంగా సరొగసీనే బూటకంగా మార్చేస్తున్నాయని 'సృష్టి' ఉదంతం తెలియజేస్తున్నది. ఈ వివాదాస్పద ఐవీఎఫ్ సెంటర్ అద్దె గర్భం సేవల పేరిట బోలెడు డబ్బు వసూలు చేసి ఎవరి బిడ్డనో కొనుక్కువచ్చి కట్టబెట్టింది. సొంత సంతానం మీది మోజుతో తల్లిదండ్రులు సరొగసీ సేవలను ఎంచుకోగా, పదే పదే బిడ్డకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతుండటంతో డీఎన్ఏ పరీక్షలు చేయించారు. దీంతో ఆ బిడ్డ తమ సంతానమే కాదని బండారం బయటపడింది. ఈ కేంద్రాలపై నియంత్రణలు, తనిఖీలు ఎంత గొప్పగా ఉన్నాయో ఈ ఉదంతం తెలియజేస్తున్నది. మాతృత్వానికి మహోన్నతమైన స్థానమిచ్చే మన దేశంలో 'అద్దె-గర్భం' అనే రెండు మాటల కలయికే కొంచెం ఇబ్బందిగా అనిపిస్తుంది. వీటికోసం అనేకమంది విదేశాల నుంచి భారత్‌కు చాలామంది వస్తుండటంతో కృత్రిమ గర్భధారణ వ్యాపారం మూడు పువ్వు లూ ఆరు కాయలూ అన్నట్టుగా ఎదిగింది. గర్భాశయాన్ని రియల్ ఎస్టేట్ తరహాలో అద్దెకు ఇస్తుండటంతో మాతృత్వం మార్కెట్ సరుకైం ది. అదే సమయంలో అనేక సామాజిక సమస్యలు తలెత్తడంతో విదేశీయులకు సరొగసీ సేవలు అందించడాన్ని ప్రభుత్వం నిషేధించింది. 2021లో తెచ్చిన చట్టం కేవలం స్వదేశీయులకు దీన్ని పరిమితం చేసింది. అదీ ధనాశ లేకుండా కేవలం సద్భావనతో చేయాలనే ఆదర్శాన్ని అందులో ఘనంగా ప్రకటించింది. అంటే ఖర్చులు మాత్రం ఇస్తారు.

గర్భానికి ఖరీదు కట్టి అద్దె చెల్లించడం ఉండదన్న మాట. సరొగసీ



సేవలు ఇచ్చిపుచ్చుకునేవారి వయసు, అందుకు సంధానం చేసే ఫెర్టిలిటీ సెంటర్లలో అనుసరించాల్సిన పద్ధతులపై ఎన్నో నిబంధనలు అందులో ఉన్నాయి. కేం ద్రం చట్టమైతే తెచ్చింది కానీ, దాని అమలుపై అంతగా శ్రద్ధ చూపలేదు. దీని ఫలితమే తాజా గా సంచలనం సృష్టిస్తున్న నకిలీ సరొగసీ కేసు. ఈ నేపథ్యంలో ఫెర్టిలిటీ సెంటర్లలో జరుగుతు న్న అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఐవీఎఫ్ ప్రక్రియకు అవసరమైన అండాలు, వీర్యకణాలు లేని దంపతులకు వాటిని ఆయా కేంద్రాలు కొంత సొమ్ము తీసుకుని సరఫరా చేస్తాయి. వీటిని అధికారికంగా దాతల నుంచి కాకుండా పేదలు, నిస్సహాయ వర్గాల నుంచి సేకరిస్తున్నారు. ఐవీఎఫ్‌తో ఫలదీకరణం చెందిన పిండాన్ని గర్భంలో ప్రవేశపెట్టే ముందు పీజీటీ జన్యు పరీక్షలు జరుపుతున్నారో, లేదో తెలియదు. అసలు ఆ పరీక్ష ల్లో సిసలైన ఫలితాలు వస్తాయా, రావా అనేది మరో ప్రశ్న.

ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం మనది. మొన్నటిదాకా చైనా దక్కించుకున్న మొదటి స్థానం ఇటీవలే భారత్ సొం తం చేసుకున్నది. జన సంపదకు కొదవ లేని దేశంలో కృత్రిమ గర్భధారణతో పిల్లల్ని కన డం అవసరమా? అనే వాదనలుండనే ఉన్నా యి. నిజానికి అనాథల సమస్యకూ, వారసుల ఆకాంక్షకూ దత్తత అనే పరిష్కారమార్గం ఉం డనే ఉన్నది. అయితే ఆచరణాత్మకత, సెంటిమెంట్ చాలా సందర్భాల్లో పరస్పర విరుద్ధ దిశల్లో పోతాయనేది తెలిసిందే. రక్తం పంచుకుపుట్టిన బిడ్డనే కావాలంటే సమస్యలు ఎదుర్కోక తప్పదు. ఈ పరిస్థితుల్లో ప్రామాణికమై న రీతిలో విధివిధానాలను మరింత కఠినంగా రూపొందించడం, వాటిని కచ్చితంగా అమలు చేయడం ఒక్కటే పరిష్కారం. అంతే తప్ప మాతృత్వాన్ని, సంతాన సౌభాగ్యాన్ని లాభసా టి వ్యాపారానికి బలిచేయడం ఎంతమాత్ర మూ సమర్థనీయం కాదు.

## మిమ్స్ కళాశాల పై చర్యలు తీసుకోవాలి : ఐబీ చౌరస్తాలో ధర్నా

**మంచిర్యాల, తెలంగాణ దిశ :** జిల్లా కేంద్రంలోని జూనియర్ మిమ్స్ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మృతురాలు కొత్తపల్లి. సహస్ర కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. వీరికి జిల్లాలోని వివిధ పార్టీలు, విద్యార్థి సంఘాల నాయకులు మద్దతుగా నిలిచారు. లక్షట్టిపేట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కొత్తపల్లి సహస్ర జిల్లా కేంద్రంలోని మిమ్స్ కళాశాలలో బైపీసీ రెండో సంవత్సరం చదువుతుంది. మంగళవారం సాయంత్రం కళాశాల మూడవ అంతస్తు నుంచి పడి తీవ్రగాయాల పాలయింది. సహస్రను జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందింది. సహస్ర కుటుంబానికి న్యాయం చేయాలని, ఆ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆమె కుటుంబ సభ్యులు ఆందోళన నిర్వహించారు. పట్టణంలోని ఐబీ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. వారికి మద్దతుగా విద్యార్థి సంఘాలు సైతం ఆందోళన నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లో మిమ్స్ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా నడిపిస్తున్న యాజమాన్యం పై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని విద్యార్థి సంఘాలతో పాటు, కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు.

# యూరియా కొరత లేకుండా చూడాలి

**జయశంకర్ భూపాలపల్లి, తెలంగాణ దిశ :**
రైతులకు సమస్య రాకుండా యూరియా సరఫరా చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఐడిఓసీ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి యూరియా లభ్యతపై వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల అధికారులు, సహకార సంఘాల చైర్మన్లు తో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని తెలిపారు. కొన్ని చోట్ల పట్టాదారు పాసు పుస్తకం ఉన్నప్పటికి రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేస్తున్నారని అలా కాకుండా పట్టా పుస్తకం లేని రైతులకు ఆధార్ కార్డు ప్రామాణికంగా తీసుకుని రైతులకు యూరియా ఇవ్వాలని తెలిపారు. అధిక ధరలకు ఎరువులు విక్రయాలు చేస్తే దుకాణం లైసెన్స్ రద్దు చేసి, పోలీస్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే నడపలేని సీఈవోలపై ఎందుకు చర్యలు తీసుకోవడం



లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని కావాలని కొందరు దళారులు రైతులను ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.

చిట్యాల మండలంలో యూరియా కొరత ఉంది, ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేశారా లేదా కో అపరేటివ్ వ్యవస్థ వల్ల రైతులకు ఇబ్బంది రానీయొద్దని సహకార అధికారికి సూచించారు. చిట్యాల రైతులు మొగుల్లపల్లి వెళ్తున్నారు అందువల్ల వారికి సమస్యలు వస్తున్నాయని, చిట్యాలలో యూరియా విక్రయాలు చేయాలని స్పష్టం చేశారు. రైతులకు నష్టం చేసే వ్యక్తులను ఉపేక్షించబోమని తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ అధికారి బాబూరావు, సహకార అధికారి వాలియా నాయక్, మార్క్ ఫెడ్ అధికారి శ్యామ్, సహకార సంఘాల సీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# మాయమవుతున్న మానవ విలువలు !

మాయమవుతున్నడమ్మా..మనిషన్న వాడు అన్న చందంగా మన సమాజాం తయారయ్యింది. హత్యలు, హత్యాచారాలు,అకృత్యాలు నిత్యకృత్యం అయ్యాయి. అమ్మాయిలు కనిపిస్తే అ÷-యాచారం చేసి చంపేస్తున్నారు. కాలేజీలకు వెళ్లాలంటేనే భయంకర పరిస్థితులు ఉన్నాయి. తోటి విద్యార్థి లేదా పాఠాలు చెప్పే టీచర్లు ఎవరు కాటేస్తారో తెలియని పరిస్థితి ఉంది. అత్యాచారంతో పాటు ఏకంగా హత్యలు చేసేస్తు న్నారు. ప్రతిఘటించినా కిరాతకంగా చంపేస్తున్నారు. మృగాళ్ల రాక్షసప్రవృత్తి మితిమీరి పోతోంది. భర్తలను చంపే భార్య..భార్యలను చంపే భర్తలు..ప్రేమ పేరుతో చంపే కుర్రాళు ..ఒంటరిగా వెళ్ళిన అమ్మాయిని కాపుకాసి ఎత్తుకెళ్లు హత్యాచారం చేయడం వంటివన్నీ నిత్యం చూస్తున్నాం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడే వేధింపులకు పాల్పడితే..; కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగతజీవిగా తుప్పల్లో పడి ఉంటే ... మహిళలకు ఇంకేం భద్రత ఉన్నట్లు... భర్తలను వదించుకునే భార్యల క్రమసంఖ్య పెరుగు తోంది. ప్రియుడి మోజుల చంపేవారు కొందరు....ప్రియురాలి కోసం భార్యలను వదిలించుకునే వారు మరికొందరు... ఆస్తుల పంచాయితీల్లో అన్నాతమ్ములమనే భావన పోతోంది. అన్నను తమ్ముడు చంపడమో..తమ్ముడిని అన్నను చంపడమో మామూలు విషయం అయ్యింది. మద్యానికి బానిసలై తల్లిదండ్రులను కడతేరుస్తున్నారు. తల్లులను, తండ్రులను కడతేర్చడానికి వెనకాడడం లేదు. ఇలా దేశంలో ఎక్కడ చూసినా రోజుకు డజన్ల కొద్దీ సంఘటనలు వినాల్సి వస్తోంది. పోలీసులు అన్నా..జైలు అన్నా భయం లేకుండా పోతోంది. కొన్ని రోజులు జైలుకు వెళ్లి వద్దాంలే అన్న ధోరణి కనిపిస్తోంది. జైలుకు వెళతామన్న జ్ఞానం లేకుండా కడతేరు స్తున్నారు. ఇక అత్యార ఘటనలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కూతరు ప్రియుడితో కలసి తల్లిని హత్య చేయించింది. వరంగల్‌లో ప్రియురాలు మోజులో పడి భార్యను నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల ఓ డెంటిస్ట్ ఆత్మహ్తాయ చేసుకుంది. ఇలా ఒకటనికాదు..వందలకొద్దీ అనేక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో పడిపోతున్న విలువలు, పెరుగుతున్న విష సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కోల్‌కతాలో వరుస హత్యాచార ఘటనలు..ఆందోళన కలిగించాయి. కోల్‌కత్తా లాకాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల అత్యాచారం,ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్‌లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం.. దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగు తుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18ఏళ్ల లోపు వారు కాగా, 66శాతం మంది 18-30 ఏళ్ల లోపువారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న హత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నారు. దేశంలో,రాష్ట్రంలో విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతిభద్రతల పరంగా మన వెనుక బాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణులను ఎత్తి చూపుతు న్నాయి. చదువుకునే చోట విద్యార్థినులకు తగిన భద్రత కరువైన సంఘటనలు ఇటీవల అనేకం వెలుగు చూశాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం. ఒడిషాలో బిఇడి విద్యార్థిని తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అధ్యాపకుడి మీద ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణం. బాధితురాలి ఆవేదనపై సంబంధిత అధికారులు, పోలీసులు తగు విధంగా స్పందించనప్పుడు - అది వేధించేవాడికి మరింత బలమవుతుంది. ధైర్యాన్ని కూడగట్టుకొని ఫిర్యాదు చేసిన బాధితురాలి ఆత్మస్థయిరాన్ని దెబ్బ తీస్తుంది. ఈ దుస్థితే భవిష్యత్తు లో ఉపాధ్యాయినిగా ఎదగాల్సిన విద్యార్థిని బలన్మరణానికి దారి తీసింది. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించని కళాశాల యాజమాన్యం పైనా, అధికారుల పైనా ఒడిశాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవుతోంది. విద్యార్థి సంఘాలు గురువారం రాష్ట్ర బంద్ పాటించాయి. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు... తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నట్టు- ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు- గత నెలలో వచ్చిన వార్తలు సంచలనం కలిగించాయి. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగి స్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారుతోంది. ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యం చేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమ వుతోంది. సంచలనం కలిగించిన ఆయేషా, రిషితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు- చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే కఠిన శిక్షలు విధాల్సిందే. మరణశిక్షలకు సైతం వెనకాడరాదు. అలాగే చిన్నిప్పటి నుంచే విలువలతో కూడా పాఠ్యాం శాలు బోధించాలి. మన కుటుంబ వ్యవస్థ గురించి బోధనలు జరగాలి. హితోపదేశాలకు సంబంధించిన పాఠాలు చెప్పాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లుగా మన పాఠ్యాంశాలను మార్చుకోవాల్సి ఉంది. ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లల నడవడిని తల్లదండ్రులు పట్టించుకోవడం లేదు. మళ్లీ మన విద్యావిధానం, విలువలు, సంస్కృతి తదితర అంశాలనో బోధనగా చేర్చి మార్పునకు కృషిచేయాల్సి ఉంది. సమజాంలో టీచర్లు ముందుగా మారాలి. రాజకీయ నాయకులు, మేధావులు ఉత్తమ విద్యావిధానం కోసం పాటుపడాలి. అప్పుడే కొంతయినా మార్పు రాగలదు.


# కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న, రైతాంగ వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట్ రెడ్డి..**




**జమ్మికుంట, తెలంగాణ దిశ :** ఇల్లంతకుంట మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండలం మహాసభ తిప్పరపోయిన శ్రీకాంత్, అధ్యక్షతన నిర్వహించారు. మహాసభను ఉద్దేశించి వర్ణ వెంకట్ రెడ్డి, మాట్లాడుతూ, కేంద్రలోని బిజెపి ప్రభుత్వం నూతన మార్కెట్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని. సి2 ప్లస్ 50 శాతం ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలని, రైతు రుణాలు రద్దు చేయాలని, కౌలు రైతుల రక్షణకు సమగ్ర చట్టం చేయాలని, ఇండో అమెరికన్ ఫ్రీట్రేడ్ అగ్రిమెంట్లు తిరస్కరించాలని, ఉపాధి హామీ పథకం 200 రోజులకు, రోజువారీ కూలీ రూ.600కు పెంచాలని, విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ,నూతన వ్యవసాయ మార్కెట్ పాలసీని వెంటనే రద్దు చేయకపోతే రైతాంగం తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించే పంటల ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కేటాయించి, కొనుగోలు చేయాలన్నారు. ఈ మహాసభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము, జవాజి అనిల్, వోజ్యోతుల రవి, నల్లగొండ రమేష్, కౌశిక్, వెంకటేశ్వర్లు, సురేష్, కుమార్, ప్రశాంత్, ఎల్లయ్య, శ్రీకాంత్, తిరుపతి, మల్లయ్య, రైతులు, పాల్గొన్నారు...

## సముద్ర మార్గంలో కార్గో తగ్గలేదు..



ట్యుటికోరిన్: భారతీయ ఎగుమతులపై అమెరికా భారీ టారిఫ్‌ల ప్రభావాలపై ఆందోళన నెలకొన్నప్పటికీ.. సముద్ర మార్గంలో సరుకు రవాణా తగ్గలేదని కేంద్ర షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ తెలిపారు. భారతీయ మారిటైమ్ రంగం అసాధారణ స్థాయిలో పురోగమిస్తోందని పేర్కొన్నారు. తమిళనాడులో వీవోసీ పోర్టులో గ్రీన్ హైడ్రోజన్ పైలట్ ప్రాజెక్టు ప్రారంభంతో పాటు ఇతరత్రా పలు కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా మంత్రి ఈ విషయాలు చెప్పారు. ఆగస్టు 27 నుంచి భారత ఎగుమతులపై సుంకాలను అమెరికా 50 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. దీనితో ఎగుమతులపై ప్రభావం పడుతుందనే ఆందోళనల నేపథ్యంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఏప్రిల్%–%జూలై మధ్యకాలంలో అమెరికాకు భారత ఎగుమతులు 22 శాతం పెరిగి 33.53 బిలియన్ డాలర్లకు, దిగుమతులు 12 శాతం పెరిగి 17.41 బిలియన్ డాలర్లకు చేరాయి. ఈ వ్యవధిలో భారత్‌కు అమెరికా అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా నిల్చింది.

## విన్‌ఫాస్ట్ మరో రెండు ఈవీలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6: వియత్నాంనకు చెందిన ఈవీ కార్ల తయారీ సంస్థ విన్‌ఫాస్ట్..దేశీయ మార్కెట్లో పట్టుబిగించడానికి సిద్ధమైంది. ఇప్పటికే పలు వాహనాలను విడుదల చేసిన సంస్థ..తాజాగా మరో రెండు మాడళ్లను పరిచయం చేసింది. వీటిలో మేడ్–ఇన్ ఇండియా ప్రీమియం ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలు వీఎఫ్6, వీఎఫ్7 మాడళ్లు ఉండటం విశేషం. వీటిలో 59.6 కిలోవాట్ల బ్యాటరీతో తయారు చేసిన వీఎఫ్6 మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 468 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.కేవలం 25 నిమిషాల్లోనే 10 శాతం నుంచి 70 శాతం వరకు బ్యాటరీ రీచార్చి కానున్న ఈ కారు దేశీయ అవసరాలను దృష్టిలో పెట్టుకొని తయారు చేసింది. 12.9 ఇంచుల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, ఆటోమేటిక్ ఏసీ, 8.9 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారులో ఎనిమిది స్పీకర్ ఆడియో సిస్టమ్, ఏడు ఎయిర్‌బ్యాగ్‌లు ఉన్నాయి.




# కోఆపరేటివ్ రంగం పటిష్టం..

న్యూఢిల్లీ: జీఎస్‌టీ రేట్ల తగ్గింపుతో దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా డెయిరీ రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, కోఆపరేటివ్ రంగం బలోపేతం అవుతుందని కేంద్ర సహకార శాఖ వెల్లడించింది. పాల ఉత్పత్తులు, ఆహార ప్రాసెసింగ్ ఉత్పత్తులు, వ్యవసాయ యంత్రాలు, ఎరువులు, బయో%–%పెస్టిసైడ్లు, రవాణా వాహనాలపై పన్ను తగ్గింపుల వల్ల రైతులు, కోఆపరేటివ్ సంస్థలు, గ్రామీణ వ్యాపారాలు నేరుగా లాభపడనున్నాయి. ఈ నిర్ణయాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని నిపుణులు విశ్లేస్తున్నారు. సంస్కరణల్లో భాగంగా పాలు, పనీర్‌పై జీఎస్‌టీని పూర్తిగా మినహాయించగా, వెన్న, నెయ్యిలపై పన్ను 12% నుంచి 5%కి తగ్గుతుంది. పాల డబ్బాల (ఇనుము, స్టీల్, అల్యూమినియం) పైన కూడా పన్ను తగ్గింపుతో పాల ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి. దీని వలన డెయిరీ రైతులకు ఆదాయం పెరుగుతుందని, గ్రామీణ మహిళా స్వయంసహాయక సంఘాలకు ఇది పెద్ద ఊరట అవుతుందని నిపుణులు తెలిపారు. మొత్తం మీద, ఈ పన్ను తగ్గింపులు కోట్లాది గృహాలకు చౌకైన ఆహార ఉత్పత్తులు అందించడంతోపాటు, రైతుల ఆదాయాన్ని పెంచి, గ్రామీణ వ్యాపారాలు మరింత బలోపేతం కావడానికి దోహదం చేయగలవని పేర్కొన్నారు. 'నెక్స్ట్‌జెన్ జీఎస్‌టీ సంస్కరణల'ను డెయిరీ కోఆపరేటివ్ రంగం స్వాగతించింది. అమూల్ వంటి ప్రముఖ కోఆపరేటివ్ బ్రాండ్లు దీనిని రైతు%–%గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కీలక అడుగుగా అభివర్ణించాయి. ఆహార ప్రాసెసింగ్‌కి ఊతం: చీజ్, నమ్‌కీన్‌లు, పాస్తా, జామ్, జెల్లీ, ఫ్రూట్ జ్యూస్ డ్రింక్స్, భుజియా వంటి ఉత్పత్తులపై జీఎస్‌టీ 5 శాతానికి పరిమితం కానుంది. చాక్లెట్స్, కార్న్‌ఫ్లేక్స్, ఐస్‌క్రీమ్, బిస్కెట్లు, కాఫీ వంటి ఉత్పత్తులపై పన్ను 18% నుంచి 5%కు తగ్గించడం వల్ల ప్రజలపై భారం తగ్గనుంది. దీంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగి,




ఆహార ప్రాసెసింగ్ రంగం పుంజుకునే అవకాశం ఉంది. రైతులకు ఉపశమనం: 1800 సీసీ లోపు ట్రాక్టర్లు, వాటి విడి భాగాలపై జీఎస్‌టీని 5 శాతానికి తగ్గించడం, అలాగే ఎరువుల తయారీలో వాడే అమోనియా, సల్ఫ్యూరిక్ యాసిడ్, నైట్రిక్ యాసిడ్‌పై పన్ను 18% నుంచి 5 శాతానికి తగ్గించడం వంటి అంశాలు రైతులకు ప్రయోజనం చేకూర్చనున్నాయి. 12 రకాల బయో%–%పెస్టిసైడ్లు, మైక్రోన్యూట్రియెంట్లపై పన్ను తగ్గింపుతో సేంద్రియ వ్యవసాయానికి ఊతం లభిస్తుంది. ట్రక్కులు, డెలివరీ వ్యాన్లపై పన్ను 28% నుంచి 18%కి తగ్గించడంతో రవాణాకు సంబంధించి వాహనాలపరమైన భారం గణనీయంగా తగ్గనుంది. రైతుల ఉత్పత్తులు మార్కెట్లకు తక్కువ ఖర్చుతో చేరి, ఎగుమతుల పోటీ సామర్థ్యం పెరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. గూడ్స్ క్యారేజ్ వాహనాల థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌పై పన్ను తగ్గించడం మరో ముఖ్యమైన నిర్ణయమని విశ్లేషకులు తెలిపారు.

# కార్ల ధరల తగ్గింపు షురూ...

ముంబై: జీఎస్‌టీ క్రమబద్ధీకరణ ప్రయోజనాన్ని కస్టమర్లకు అందించేందుకు ఆటో కంపెనీలు సిద్ధమయ్యాయి. అందులో భాగంగా తమ వాహన ధరలను గణనీయంగా తగ్గిస్తున్నాయి. పండుగ సీజన్ అమ్మకాలు పెంచుకునే లక్ష్యంలో భాగంగా మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, రెనో ఇండియా, టయోటా కిర్లోస్కర్ ఇండియా, వాహన ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. ఇప్పటికే టాటా మోటార్స్ తమ ప్యాసింజర్ వాహన ధరల్ని కనీసం రూ. 75 వేల నుంచి గరిష్టంగా రూ. 1.45 లక్షల వరకు తగ్గిస్తామని తెలిపింది. మరో వైపు సవరించిన జీఎస్‌టీ రేట్లకు అనుగుణంగా కార్ల ధరలను తగ్గించేందుకు కసరత్తు చేస్తున్నట్లు మారుతీ సుజుకీ ఇండియా చైర్మన్ ఆర్ సీ.భార్గవ చెప్పారు. మైత్రానికి ఈ పండుగ సీజన్‌లో వాహన విక్రయాలు దుమ్ముదులిపేస్తాయని ఆటో పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు. మహీంద్రా అండ్ మహీంద్రా: ఎక్స్‌యూవీ3ఎక్స్ఓ డీజిల్ మోడల్‌పై రూ.1.56 లక్షల వరకు, స్కా ర్పియో ఎన్ ధర రూ.1.45 లక్షలు వరకూ తగ్గించింది. ఎక్స్‌యూవీ700పై రూ.1.43 లక్ష,లు, ఎక్స్‌యూవీ3ఎక్స్ఓ పెట్రోల్ మోడల్‌పై రూ.1.40 లక్షల వరకు, థార్ 2డబ్ల్యూడీ (డీజిల్) వేరియంట్ రూ.1.35 లక్షల వరకు, థార్ 4డబ్ల్యూడీ డీజిల్ కార్లపై రూ.1.01 లక్షల వరకు, స్కార్పియో క్లాసిక్ రూ.1.01 లక్షల వరకు థార్ రోక్స్ పై రూ.1.33 లక్షల వరకు తగ్గింపు ప్రకటించింది. బొలెరో/నియోపై రూ.1.27 లక్షలు తగ్గించింది. జీఎస్‌టీ కొత్త రేట్లు సెప్టెంబర్ 22, 2025 నుండి అమల్లోకి రావాల్సి ఉంది. కానీ మహీంద్రా మాత్రం తక్షణమే వినియోగదారులకు లాభం చేకూర్చాలని నిర్ణయించింది. కంపెనీ చైర్మన్ ఆనంద్ మహీంద్రా తన సోషల్ మీడియా సందేశంలో, "అందరూ సెప్టెంబర్ 22 కోసం ఎదురుచూస్తున్నారు. కానీ మేము ఇప్పుడే జీఎస్‌టీ ప్రయోజనాలను అందిస్తున్నాం. తక్షణమే (సెప్టెంబర్ 6 నుంచే) తగ్గింపు రేట్లను పొందండి" అని పేర్కొన్నారు. రెనో ఇండియా సైతం: తన మోడళ్లపై



తగ్గింపులను జీఎస్టీ క్రమబద్ధీకరణకు అనుగుణంగా ప్రకటించింది. మోడళ్ల వారీగా తగ్గిన రెనో రేట్లను పరిశీలిస్తే.. ఎంట్రీ లెవల్ క్విడ్ మోడల్ ధర రూ.55,095 తగ్గింది. ట్రైబర్ మోడల్ రూ.80,195 వరకు చౌకగా మారుతుంది. కైగర్ మోడల్ రూ.96,395 వరకు ధర తగ్గింపుతో అందుబాటులోకి వస్తోంది. తగ్గింపు ధరలు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తాయని కంపెనీ పేర్కొంది. తగ్గింపు బాటలో టయోటో కిర్లోస్కర్: టయోటా కిర్లోస్కర్ మోటార్ సైతం జీఎస్‌టీ రేటు తగ్గింపు ప్రయోజనాలను పూర్తి స్థాయిలో కస్టమర్లకు బదిలీ చేస్తామని ప్రకటించింది. తమ కార్ల ధరలను గరిష్టంగా రూ.3.34 లక్షల వరకు తగ్గించనున్నట్లు వెల్లడించింది. సెప్టెంబర్ 22 నుంచి చేసే అన్ని డెలివరీలపై ఈ తగ్గింపు వర్తిస్తుందని సంస్థ వెల్లడించింది. కంపెనీ వెల్లడించిన వివరాల ప్రకారం ... ఫార్చ్యూనర్ ధర రూ. 3.49 లక్షల వరకు తగ్గనుంది. వెల్‌ఫైర్ ధర రూ. 2.78 లక్షలు, హైలక్స్ ధర రూ.2.52 లక్షలు, కామ్రీ ధర రూ.1.01 లక్షల తగ్గనున్నాయి. కామ్రీ ధరలో రూ. 1.01 లక్షలు, లెజెండర్‌లో రూ. 3.34 లక్షలు, అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌లో రూ. 65,400, గ్లాంజాలో రూ. 85,300 తగ్గింపు ఉంటుంది.

## బీమా లాభం అంతంతే!

**హైదరాబాద్, , తెలంగాణ దిశ :** ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై ఇప్పటివరకూ ఉన్న 18 శాతం వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ను మినహాయిస్తూ జీఎస్టీ పాలక మండలి కీలక నిర్ణయం తీసుకోగా ఇది చారిత్రాత్మకమని కేంద్రంలోని మోదీ సర్కారు ప్రచారం చేసుకొంటున్నది. కానీ, తాజా నిర్ణయంతో బీమా పాలసీలు కొనే కోట్లాదిమందికి దక్కే ప్రయోజనం అంతంతేనని తెలుస్తున్నది. బీమాపై జీఎస్టీని పూర్తిగా తొలగించినప్పటికీ పాలసీదారులకు ఆ స్థాయిలో ప్రయోజనం చేకూరబోదని పరిశ్రమ వర్గాలే చెప్తున్నాయి మరి. ఈ క్రమంలోనే బీమా బేస్ టారిఫ్ రేట్లు 3 నుంచి 5 శాతం పెరగవచ్చని హెచ్చరిస్తున్నారు. దీంతో ఇప్పుడు దీనిపై పెద్ద ఎత్తునే చర్చ జరుగుతున్నది. లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలపై ఇప్పటివరకూ 18 శాతం జీఎస్టీ అమల్లో ఉండేది. దీనిని ప్రస్తుతం పూర్తిగా మినహాయించారు. అంటే జీఎస్టీ సున్నా శాతానికి చేరిందన్నమాట. ఈ నెల 22వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానున్నది. తాజా నిర్ణయంతో బీమా పాలసీలు చవగ్గా అందుబాటులోకి వస్తాయని.. మరింత మంది సామాన్యులు పాలసీలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తారని.. ఇది వారిపై ఆర్థిక భారం తగ్గిస్తుందని కేంద్రంలోని పెద్దలు చెప్తున్నారు. అయితే బీమాపై జీఎస్టీని జీరోకి చేర్చినంత మాత్రాన పూర్తిగా ఈ ప్రయోజనాలు పాలసీదారులకు అందుతాయని చెప్పలేమని బీమా, ఆర్థిక రంగా నిపుణులు చెప్తున్నారు. కంపెనీలకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) ప్రయోజనాలు అందకపోవడమే దీనికి కారణమని విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం బీమా కంపెనీలు పాలసీలను అమ్మేటప్పుడే కొనుగోలుదారుల నుంచి 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్నాయి. అలాగే ఈ సంస్థలు తాము పెట్టుకున్న కార్యాలయాలకు చెల్లిస్తున్న అద్దెకు, ఏజెంట్లకు ఇస్తున్న కమీషన్లకు, మార్కెటింగ్ తదితర కార్యకలాపాలకుగాను అన్ని దశల్లో ప్రభుత్వానికి జీఎస్టీని చెల్లిస్తూపోతున్నాయి. చివరకు ఈ మొత్తాన్ని పాలసీ అమ్మకాల ద్వారా వచ్చే జీఎస్టీ ఆదాయంలో మినహాయించుకొని మిగిలిన దాన్నే సర్కారుకు చెల్లిస్తున్నాయి. ఈ సర్దుబాటు సౌకర్యమే ఐటీసీ. జీఎస్టీ ఎత్తివేతతో ఐటీసీ క్లెయిములకు ఆస్కారమే లేకుండా పోతున్నది. దీంతో తమ వ్యాపార కార్యకలాపాలకు చేసే చెల్లింపుల భారం ఇకపై కంపెనీలపైనే పడబోతున్నది. అందుకే ఈ భారాన్ని పాలసీదారులపైనే కంపెనీలు వేసే వీలుందని ఇండస్ట్రీ విశ్లేషకులు చెప్తున్నారు. ఇదే జరిగితే పాలసీల బేస్ ప్రీమియం ధరలు 3 నుంచి 5 శాతం పెరగవచ్చని అంటున్నారు. కాబట్టి పాలసీదారులు చెల్లించే మొత్తాలు తగ్గినా.. ప్రీమియంపై జీఎస్టీ ఎత్తివేత పూర్తి ప్రయోజనం మాత్రం అందకపోవచ్చనే పేర్కొంటున్నారు. ఉదాహరణకు.. గతంలో బేస్ ప్రీమియం నెలకు (జీఎస్టీని మినహాయించి) రూ.3,000 అనుకొంటే, ఇప్పుడు తాజా నిర్ణయంతో అది రూ.3,150 వరకూ పెరగొచ్చని అంచనా.





## పన్ను నిర్ధారణలో సిత్రాలపై సర్వత్రా విమర్శలు

న్యూఢిల్లీ,: ఇటీవలి వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) సవరణల్లో కేంద్ర ప్రభుత్వం ఓ సందేశాన్నిచ్చింది. కూల్‌డ్రింక్స్, ఐస్డ్ టీలు, ఎనర్జీ బేవరేజెస్, ఇతర చక్కెర ఆధారిత శీతల పానీయాలు ఆరోగ్యానికి హానికరమన్నదే అది. అందుకే గరిష్ఠంగా 40 శాతం పన్ను వేసింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో షుగర్ అనేది కేవలం ఆహారం మాత్రమే కాదు.. ప్రజల ఆరోగ్యం కూడా. కాబట్టి ఈ పన్ను భారం సరైనదేననుకోవచ్చు. అయితే గులాబ్ జామూన్, కాజూ కట్లీ, రసగుల్లా, హల్వా తదితర మిఠాయిలపై పన్నును 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. మరి ఇదేం లెక్క అన్నదే ఇప్పుడు అందరి మదిలో మెదులుతున్న ప్రశ్న. చక్కెర వినియోగం ఆరోగ్యానికి హానికరమే అని జీఎస్టీ కౌన్సిల్ భావించినప్పుడు.. కోలాలు, కూల్‌డ్రింక్స్‌తోపాటు మిఠాయిలపైనా గరిష్ఠ పన్నునే వేయాలి కదా అని నిపుణులు నిలదీస్తున్నారు. ప్రజారోగ్యం శీతల పానీయాల అంశంలోనే గుర్తొస్తుందా? అన్నది వారి వాదన. మరి.. మోతాదుకు మించిన చక్కెర.. పెట్ బాటిల్స్‌లో ఉన్నా, సంప్రదాయ స్వీట్ బాక్సుల్లో ఉన్నా ప్రమాదమే కదా. భారతీయ వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) వివరాల ప్రకారం.. మనం రోజూ తీసుకునే క్యాలరీల్లో చక్కెర ద్వారా వచ్చేవి 5 శాతాన్ని మించకూడదు. నిజానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) సూచించిన 10 శాతం కంటే ఇది తక్కువే. దేశంలో పెరుగుతున్న చక్కెర వినియోగం, తద్వారా వస్తున్న అనారోగ్య సమస్యలకు ఐసీఎంఆర్ మార్గదర్శకాలు నిదర్శనం. ఇక నగర, పట్టణ ప్రాంత ప్రజలు రోజూ 80–90 గ్రాముల చక్కెరను తింటున్నారు. అసలు మోతాదు కంటే ఇది మూడు రెట్లు ఎక్కువ. స్వీట్ల విషయానికొస్తే.. భారతీయులకు ఎంతో ప్రత్యేకం. ఇవి లేకుండా పండుగలు, శుభకార్యాలను ఊహించలేమంటే అతిశయోక్తి కాదు. అయితే కార్బోనేటెడ్ డ్రింక్స్‌తో పోల్చితే ఈ మిఠాయిల్లో వాడే చక్కెర శాతమే ఎక్కువ. ఒక్క గులాబ్ జామూన్‌లో 56 గ్రాముల పిండి పదార్థాలుంటాయి. వీటిలో చక్కెరే అధికం. అయితే 250 ఎంఎల్ కూల్‌డ్రింక్‌లో 26 గ్రాములే ఉంటాయి. దీంతో మిఠాయిలు మితిమీరి తింటే శరీరంలో ఇన్సులిన్ స్థాయిలు పెరిగి ఫ్యాటీ లివర్, ఊబకాయం, డయాబెటిస్, మెటబాలిక్ డిస్‌ఫంక్షన్ సమస్యలు తప్పవని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే దేశంలో10.1 కోట్ల షుగర్ వ్యాధిగ్రస్తులున్నారు. మరో 13.6 కోట్ల మందికి షుగర్ వ్యాధి ముప్పు పొంచి ఉన్నదని లెక్కలు చెప్తున్నాయి.



# మరో కొత్త రికార్డు స్థాయికి చేరిన బంగారం

దేశంలో బంగారం ధరలు ఊహించని స్థాయిలో రికార్డులను నమోదు చేస్తున్నాయి. ఇటీవల ఆల్‌టైమ్ హై స్థాయిలను దాటిన తర్వాత శుక్రవారం మరోసారి భారీగా పెరిగాయి. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, దేశ రాజధానిలో శుక్రవారం బంగారం ధరలు రూ. 900 పెరిగి రూ. 1,06,970కి చేరుకున్నాయి. ప్రధానంగా స్టాకిస్టుల నుంచి కొనుగోళ్లు పెరగడం, అంతర్జాతీయ పరిణామాల కారణంగా పసిడి ధరలు రికార్డు గరిష్టాలు నమోదు చేస్తున్నాయి. సెప్టెంబర్ 16–17న జరగనున్న పాలసీ సమావేశంలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు తగ్గింపును ఎంచుకోవచ్చనే సంకేతంతో వ్యాపారులు భారీగా బంగారంపై మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ మార్కెట్లో స్వచ్ఛమైన బంగారం పది గ్రాములు రూ. 760 పెరిగి రూ. 1,07,620 ఉండగా, ఆభరణాల తయారీ వాడే 22 క్యారెట్ల పసిడి 10 గ్రాములు రూ. 700 పెరిగి రూ. 98,650కి చేరుకుంది. వెండి ధరలు కూడా కిలో రూ. 1,36,000(అన్ని పన్నులతో సహా)కి చేరుకుంది. ఈ వారంలో అమెరికాలో విడుదలైన ఉపాధి గణాంకాలు నిరాశజనకంగా ఉండటం, రానున్న ఫెడ్ సమావేశంలో రేట్ల కోత ఉంటుందని అంచనాలు పెరగడంతో



ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున బంగారంలో పెట్టుబడులకు మళ్లారు. దీనికి తోడు రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం సానుకూలంగా లేకపోవడం కూడా బంగారం ధరలను ప్రభావితం చేశాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ అన్నారు.

# కొత్త జీఎస్టీ సంస్కరణలతో ప్రభుత్వానికి రూ. 3,700 కోట్ల నష్టం





వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) సంస్కరణలలో భాగంగా రేట్ల తగ్గింపు ద్వారా ప్రభుత్వానికి రూ. 3,700 కోట్ల ఆదాయ నష్టాన్ని ఏర్పడుతుందని ప్రభుత్వ రంగ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) తాజా నివేదిక పేర్కొంది. ఈ రేట్ల కోత వల్ల ఏడాదిలో రూ. 48,000 కోట్ల నష్టాన్ని ప్రభుత్వం అంచనా వేయగా, వ్యవస్థలో వినియోగంతో పాటు వృద్ధి పుంజుకోవడం మూలంగా అంతిమ నష్టం రూ. 3,700 కోట్లకు పరిమితమవుతుందని ఎస్‌బీఐ నివేదిక తెలిపింది. ఇదే సమయంలో ఆర్థిక లోటుపై ప్రభావం ఉండకపోవచ్చని పేర్కొంది. జీఎస్టీ రేట్లను సవరించడం ద్వారా బ్యాంకింగ్ రంగంలో ఖర్చులు తగ్గుతాయి. ఫలితంగా మొత్తం బ్యాంకింగ్ కార్యకలాపాల్లో సానుకూల ప్రభావం ఉంటుంది. గతంలో నాలుగు శ్లాబులుగా ఉన్న జీఎస్టీ రేట్లు ఉండేవి. అందులో సుమారు 295 రకాల వస్తువులపై 12 శాతంగా ఉన్న జీఎస్టీ 5 శాతానికి దిగొచ్చింది. దీనివల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం 25–30 బేసిస్ పాయింట్లు(0.25–0.3 శాతం) తగ్గుతుందని ఎస్‌బీఐ నివేదిక వివరించింది. వచ్చే ఆర్థిక సంవత్సరం 2026–27లో కూడా ద్రవ్యోల్బణం 65–75 బేసిస్ పాయింట్లు పడిపోవచ్చని నివేదిక వెల్లడించింది.

# ఆటుపోట్ల ట్రేడింగ్‌లో సెన్సెక్స్ నిఫ్టీ చెరోదారి

ముంబై: తీవ్ర ఆటుపోట్ల మధ్య సాగిన ట్రేడింగ్‌లో శుక్రవారం సెన్సెక్స్, నిఫ్టీ చెరోదారిలో ముగిశాయి. ఆయిల్ అండ్ గ్యాస్, ఆటో షేర్లు అందించిన లాభాలను ఐటీ, ఎఫ్ఎంసీజీ షేర్లు తుడిచిపెట్టాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 715 పాయింట్ల మేరకు ఊగిసలాడి ఒక దశలో 80,321.19 పాయింట్ల కనిష్ఠ స్థాయిని నమోదు చేసింది. చివరికి 7.25 పాయింట్ల నష్టంతో 80,710.76 వద్ద ముగిసింది. నిఫ్టీ మాత్రం 6.70 పాయింట్ల లాభంతో 24,741 వద్ద ముగిసింది. వారం మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుంటే సెన్సెక్స్ 901.11 పాయింట్లు, నిఫ్టీ 314.15 పాయింట్లు లాభపడ్డాయి. శుక్రవారం ఈక్విటీ మార్కెట్ ఎలాంటి మార్పు లేకుండా తటస్థంగానే ముగిసినప్పటికీ ఇంట్రాడే కనిష్ఠ స్థాయిల నుంచి రికవరీ సాధించడం స్వల్ప సానుకూలతను సూచిస్తోందని విశ్లేషకులంటున్నారు.

అదానీ పవర్ షేర్ల విభజన: అదానీ పవర్ తన షేర్లను 1:5 నిష్పత్తిలో విభజించనుంది. పోస్టల్ బ్యాలెట్ ద్వారా వాటాదారులు షేర్ల విభజనకు ఆమోదం తెలిపారని రెగ్యులేటరీ సంస్థలకు పంపిన సందేశంలో అదానీ పవర్ తెలిపింది. తగినంత మెజారిటీతో వాటాదారులు ఈ తీర్మానాన్ని ఆమోదించినట్టు వెల్లడించింది.

## టాటా ప్యాసింజర్ వాహనాలు చౌక



న్యూఢిల్లీ, : టాటా మోటర్స్ కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ నెల చివర్లో జీఎస్టీ తగ్గనున్న నేపథ్యంలో తన ప్యాసింజర్ వాహన ధరలను రూ.1.45 లక్షల వరకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. కంపెనీకి చెందిన ప్యాసింజర్ వాహన ధరలు రూ.75 వేలు మొదలుకొని రూ.1.45 లక్షల వరకు తగ్గనున్నాయి. ఈ నిర్ణయం ఈ నెల 22 నుంచి అమలులోకి రానున్నట్టు పేర్కొంది.

జీఎస్టీతో తగ్గనున్న భారాన్ని కస్టమర్లకు బదలాయించడంలో భాగంగా వాహన ధరలు దించినట్టు టాటా మోటర్స్ ప్యాసింజర్ వాహన ఎండీ శైలేష్ చంద్ర తెలిపారు. 1,200 సీసీ కంటే తక్కువ సామర్థ్యం కలిగిన పెట్రోల్, ఎల్‌పీజీ, సీఎన్‌జీ మాడళ్లపై జీఎస్టీని 18 శాతానికి తగ్గిస్తూ జీఎస్టీ కౌన్సిల్ తాజా నిర్ణయం తీసుకున్నది. అలాగే ఆపై వాహనాలపై 40 శాతం జీఎస్టీని విధించనున్నది. చిన్న కారు టియాగో రూ.75 వేలు తగ్గనుండగా, టిగోర్ రూ.80 వేలు, అల్ట్రోజ్ రూ.1.10 లక్షల వరకు దిగిరానున్నాయి కాంప్యాక్ట్ ఎస్‌యూవీ పంచ్ రూ.85 వేల వరకు దిగిరానుండగా, నెక్సాన్ రూ.1.55 లక్షల వరకు తగ్గనున్నది. ప్రీమియం ఎస్‌యూవీ హారియర్ రూ.1.4 లక్షలు, సఫారీ మాడల్ రూ.1.45 లక్షల వరకు తగ్గనున్నాయి.

## కరూర్ వైశ్యాబ్యాంక్ వడ్డీరేట్ల తగ్గింపు

న్యూఢిల్లీ,: కరూర్ వైశ్యా బ్యాంక్ వడ్డీరేట్లను 10 బేసిస్ పాయింట్లు తగ్గించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్–బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని 10 బేసిస్ పాయింట్లు లేదా 0.10 శాతం కోత పెట్టింది. ఈ తగ్గింపు అన్ని కాలపరిమితులతో కూడిన రుణాలకు వర్తించనున్నదని పేర్కొంది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో అత్యధికంగా తీసుకునే వాహన, వ్యక్తిగత ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్ఆర్ 9.45 శాతానికి దిగొచ్చింది.



# రాజకీయాలకు నల్లారి గుడ్ బై..?



**తిరుపతి, తెలంగాణ దిశ :** మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెబుతారా? ఇక విశ్రాంతి మేలన్న నిర్ణయానికి వచ్చారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. సుదీర్ఘకాలం చిత్తూరు జిల్లా రాజకీయాలలో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు కిరణ్ కుమార్ రెడ్డి. అయితే అనూహ్యంగా ఆయనకు ముఖ్యమంత్రి పదవి వరించింది. కనీసం మంత్రి పదవి చేపట్టక పోయిన ఆయనకు.. ఏకంగా సీఎం పదవి లభించింది. దాదాపు మూడున్నర సంవత్సరాల పాటు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. పాలనలో తనకంటూ ఒక మార్కు చూపించారు. అయితే రాష్ట్ర విభజన ఒకవైపు.. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోవైపు.. కిరణ్ నాయకత్వానికి గుర్తింపు లేకుండా చేసింది. అయితే దాదాపు 11 సంవత్సరాలు ఎటువంటి పదవులు చేపట్టలేదు. ఒక విధంగా రాజకీయాలతో గ్యాప్ వచ్చింది. ఇటువంటి సమయంలో పొలిటికల్ రిటైర్మెంట్ ప్రకటించడమే మేలన్న నిర్ణయానికి కిరణ్ కుమార్ రెడ్డి వచ్చినట్లు తెలుస్తోంది.చిత్తూరు జిల్లాలో నల్లారి కుటుంబానికి ప్రత్యేక స్థానం. సుదీర్ఘకాలం నల్లారి అమర్నాథ్ రెడ్డి రాజకీయాలు చేశారు. 1987లో ఎమ్మెల్యేగా ఉంటూ మృతి చెందారు. దీంతో వాయల్పాడు అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. కిరణ్ కుమార్ రెడ్డి తల్లి సరోజినమ్మ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే 1989 ఎన్నికల్లో కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 1994లో మాత్రం ఓడిపోయారు. 1999,2004, 2009 ఎన్నికల్లో గెలిచారు. ప్రభుత్వ చీఫ్ విప్ గా పదవి నిర్వహించారు. 2009లో అసెంబ్లీ స్పీకర్ అయ్యారు. అయితే రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా మెలిగారు. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో రోశయ్య సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. అయితే ఇక్కడి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా రాజీనామా చేశారు రోశయ్య. అలా 2010 సెప్టెంబర్ 25న ఏపీకి ముఖ్యమంత్రి అయ్యారు కిరణ్ కుమార్ రెడ్డి. తన మార్కు పాలనతో మంచి ఫలితాలు సాధించారు.

కానీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజనతో నామరూపాలు లేకుండా పోయింది. దీంతో కిరణ్ కుమార్ రెడ్డి ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి సమైక్యాంధ్ర పార్టీని ఏర్పాటు చేశారు. కానీ అది వర్క్ అవుట్ కాలేదు. దీంతో ఐదేళ్లపాటు రాజకీయాలకు దూరంగా ఉండిపోయారు. తర్వాత కాంగ్రెస్ పార్టీలో తిరిగి ప్రవేశించారు. కానీ అక్కడ ఉండలేక 2024 ఎన్నికలకు ముందు బిజెపిలో చేరారు. మొన్నటి ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా బిజెపి తరపున పోటీ చేశారు కిరణ్ కుమార్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మిథున్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఓడిన నాటి నుంచి నియోజకవర్గంలో పెద్దగా కనిపించడం లేదు. హైదరాబాద్ తో పాటు బెంగళూరుకె పరిమితం అవుతున్నారు. మొన్నటికి మొన్న రాజ్యసభ పదవిని ఆశించారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి వస్తుందని కూడా అంచనా వేసుకున్నారు. అయితే ఆపదవులేవీ దక్కలేదు. అయితే రాజకీయంగా వచ్చిన గ్యాప్ కారణంగానే కిరణ్ కుమార్ వెనుకబడ్డారన్న టాక్ ఉంది. అయితే ప్రస్తుతం కిరణ్ కుమార్ రెడ్డి వయసు 63. ఈ సమయంలో పొలిటికల్ గా రిటైర్మెంట్ తీసుకుంటే బెటర్ అని ఆయన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. సన్నిహితుల వద్ద ప్రస్తావించినట్లు సమాచారం. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# జింకల బెడదతో బెంబేలు

**కర్నూలు, తెలంగాణ దిశ :** జింకల పార్కు ప్రతిపాదనలకే పరిమితమైంది. దీంతో, పంటలకు జింకల బెడద తప్పడం లేదు. ఏటా రైతులు నష్టపోవాల్సి వస్తోంది. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఖరీఫ్ సీజన్‌లో అత్యధికంగా పత్తి, వేరుశనగ, మొక్కజొన్న, కంది పంటలను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం విత్తనాలను, మొలకలు వచ్చిన, చిగురించిన పంటలను జింకలు తినేస్తున్నాయి. ఆదోని, ఆలూరు, ఆస్పరి, పత్తికొండ, దేవనకొండ, తుగ్గలి, హాలహర్వి, ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల, గూడూరు, కల్లూరు, ఓర్వకల్లు, మిడుతూరు మండలాల్లోని నల్లరేగడి భూముల్లో జింకల సంచారం ఎక్కువగా ఉంది. ఒక్కో మందకు 15 నుంచి 20 జింకలు సంచరిస్తూ పొలాల్లో తిరుగుతూ పంటలను నాశనం చేస్తున్నాయి. అటవీ శాఖాధికారుల సర్వేలో తొమ్మిది వేలకుపైగా జింకలు ఉన్నట్లు గుర్తించారు. ఇవి గత ఖరీఫ్‌లో 25 వేల ఎకరాల్లోపైగా పంటలను నాశనం చేసినట్లు, సుమారు రూ.వంద కోట్ల మేర అన్నదాతలకు నష్టం వాటిల్లినట్లు అంచనా. ఏటా ఇదే పరిస్థితి ఎదుర్కోవాల్సి రావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. 2014లో కర్నూలులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీనిపై స్పందిస్తూ, జింకల బెడద నివారణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండలం దేవరగట్టు ప్రాంతంలో జింకల పార్కు ఏర్పాటుకు 250 ఎకరాల భూమిని సర్వే చేశారు. పార్కు నిర్మాణానికి రూ.14.72 కోట్లు, ఐదేళ్లపాటు దీని నిర్వహణకు రూ.29.65 కోట్లు మొత్తం రూ.44.37 కోట్లు అవసరమని, తుంగభద్ర రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలోని 35, 36, 37 బీట్ కంపార్ట్‌మెంట్‌లో 12 అడుగుల ఎత్తులో కంచె వేయాలని అటవీ శాఖాధికారులు 2016లో ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం స్పందించలేదు. దీంతో, 2018లో మరోసారి ప్రతిపాదనలు పంపారు. కాలయాపన జరిగినందున రూ.53.26 కోట్ల ఖర్చవుతుందని అంచనా వేశారు. అయినా, ఫలితం లేకపోయింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం కూడా జింకల పార్కుపై దృష్టి సారించలేదు. అప్పటి కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం కూడా పార్కు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినా అచరణకు నోచుకోలేదు. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడంతో ఇప్పుడైనా పార్కును ఏర్పాటు చేసి తమ పంటలను జింకల బారినుంచి కాపాడాలని రైతులు కోరుతున్నారు.



# సౌకర్యాల కోసం రోడ్డెక్కిన విద్యార్థులు



ఉండవెల్లి, తెలంగాణ దిశ : మండలంలోని అలంపూర్ చౌరస్తా మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల విద్యార్థులు పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసేందుకు ర్యాలీగా బయలుదేరారు. 10వ తరగతి చదువుతున్న 56 మంది విద్యార్థులు ఉదయం 8 గంటలకు హాస్టల్ నందు టిఫిన్ చేసి 44వ జాతీయ రహదారి మీదుగా ర్యాలీగా బయల్దేరారు. 7 కిలోమీటర్లు నడిచి వెళ్లిన విద్యార్థులను పోలీసులు నిల్వరించినా వినకుండా ర్యాలీగా వెళుతున్నారు. అలంపూర్ , రవిబాబు, ఉండవెల్లి , శేఖర్, మనవపాడు, చంద్రకాంత్ తన సిబ్బందితో ఇటిక్యాల పాడు స్టేజికి చేరుకుని విద్యార్థుల సమస్యల పై ఆరా తీశారు. జాతీయ రహదారి పై నడుచుకుంటూ వెళ్లడం వల్ల అనుకోని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉన్నదని ఒక అవకాశం ఇస్తే హాస్టల్లో నెలకొన్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే విధంగా చూస్తామని విద్యార్థులకు పోలీసులు నచ్చే చెప్పే ప్రయత్నం చేశారు. విద్యార్థులు ససేమీరా అంటూ గద్వాల కలెక్టరేట్ కు వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు ప్రత్యేక వాహనాన్ని రప్పించి విద్యార్థులను తిరిగి పాఠశాలకు చేర్చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రభాకర్, మనవపాడు తహశీల్దార్ జోషి, సీఐ విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులు గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను వివరించారు. నిత్యం అన్నంలో పురుగులు వస్తుండటం, విద్యార్థులకు సరిపడా అన్నం అందుబాటులో లేదని, 5వ తరగతి నుండి 10వ తరగతితో పాటు ఇంటర్ చదువుతున్న విద్యార్థులు 635 మంది ఉండటంతో బాత్రూరూమ్ సమస్య తీవ్రంగా ఉన్నదన్నారు. దీంతో వ్యవసాయ పొలాల వెంట ఒంటికి వెళ్లాల్సిన దుస్థితి ఉన్నట్లు విద్యార్థులు పేర్కొన్నారు. మినరల్ వాటర్ ప్లాట్ రిపేర్ లో ఉండటంతో తాగునీటి సమస్యతో బాధపడుతున్నట్లు విద్యార్థులు పేర్కొన్నారు. అలాగే ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారు. సమస్యల పై విన్నాంచినా పట్టించుకోవడంలేదని కన్నీటి పర్యంతం అయ్యారు. గురుకుల పాఠశాల బిల్డింగ్ ఓనర్ ధర్మారెడ్డి విద్యార్థులకు కల్పించాల్సిన వసతులను కల్పించకుండా నిత్యం పాఠశాలలో ఉంటూ విద్యార్థులను ఇష్టమొచ్చినట్లుగా కొడుతున్నారని,ఒక విద్యార్థికి సెల్ ఫోన్ తో కొట్టడం వల్ల తలకు గాయాలైనట్లు విద్యార్థులు వివరించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ మీ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తాము, గురువారం రోజు జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించి పూర్తిస్థాయిలో పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు. విద్యార్థులను రెచ్చగొట్టి రోడ్లమీద ర్యాలీగా వెళ్లే విధంగా ప్రేరేపించిన ఉపాధ్యాయుల పై ప్రత్యేకంగా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. విద్యార్థులను కొడితే ఫిర్యాదు చేయండి కేసు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థులు తిరిగి పాఠశాల తరగతి గదులకు వెళ్లారు.

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితి



వాషింగ్టన్: భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఇంకా ఖరారు కాలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం స్పష్టం చేశారు. ఆగస్టు 1 గడువు ముగియడానికి కేవలం రెండు రోజుల ముందు ఆయనీ వ్యాఖ్యలు చేశారు. పరస్పర సుంకాలు విధించే అవకాశం ఉందని చెప్పారు. భారత్‌తో చర్చలు కొనసాగుతున్నాయని, అయితే ఒప్పందం కుదరకపోతే భారత్‌పై 25 శాతం వరకు దిగుమతి సుంకాలు విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. "భారత్ 25 శాతం సుంకాలు చెల్లించాల్సి ఉంటుంది" అని ట్రంప్ స్పష్టం చేశారు. "భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఇంకా ఖరారు కాలేదు" అని పునరుద్ఘాటించారు. భారత్ తమ మిత్రదేశమేనని, తన అభ్యర్థన మేరకు పాకిస్థాన్‌తో యుద్ధం ముగించిందని ట్రంప్ పేర్కొన్నారు. గడువులోపు ఒప్పందం కుదరకపోతే భారత్ నుంచి కొన్ని ఎగుమతు లపై 20 శాతం నుంచి 25 శాతం వరకు సుంకాలు విధించేందుకు అమెరికా సిద్ధమవుతోంది. అయితే, కొత్త రాయితీలపై తొందరపడ కుండా, ఆగస్టు మధ్యలో అమెరికా బృందం సందర్శన సమయంలో వాణిజ్య చర్చలను తిరిగి ప్రారంభించాలని భారత్ యోచిస్తోంది.

సెప్టెంబర్ లేదా అక్టోబర్ నాటికి సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడమే లక్ష్యమని భారత అధికారులు తెలిపారు. చర్చలు సానుకూలంగా సాగుతున్నప్పటికీ, వ్యవసాయం, పాడి రంగాలు వివాదాస్పదంగా మిగిలాయి. సోయాబీన్, మొక్కజొన్న వంటి జన్యుపరంగా మార్పు చేసిన పంటల దిగుమతులను భారత్ గట్టిగా వ్యతిరేకిస్తోంది. పాడి మార్కెట్‌ను తెరవడానికి సుముఖంగా లేదు. ట్రంప్ గ్లోబల్ సుంకాల వ్యూహం: ట్రంప్ సోమవారం విస్తృత సుంకాల వ్యూహం గురించి సూచించారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు లేని చాలా దేశాలు త్వరలో 15శాతం నుంచి20శాతం వరకు అమెరి కా సుంకాలను ఎదుర్కోవచ్చని, ఇది ఏప్రిల్‌లో ప్రవేశపెట్టిన 10 శాతం బేస్‌లైన్ సుంకం కంటే ఎక్కువని తెలిపారు. త్వరలో 200 దేశాలకు కొత్త 'వరల్డ్ టారిఫ్' రేటు గురించి అధికారికంగా తెలియజే యనున్నట్టు ట్రంప్ ప్రభుత్వం పేర్కొంది. 2024లో భారత్, అమెరికా మధ్య వాణిజ్యం సుమారు 129 బిలియన్ డాలర్లకు చేరుకుంది.

# ఈ మరణాలను ఆపేదెలా ?

కళాశాలల్లో, కోచింగ్ సెంటర్లలో మార్కుల కోసం, ర్యాంకుల కోసం జరిగే తీవ్రమైన పోటీలో ఎంతో మంది యువత తమ చిరునవ్వులు పోగొట్టుకుంటున్నారు. వారి మనసులలో పేరుకుపోయిన ఒత్తిడి, బయటకు చెప్పుకోలేని బాధ, చివరికి ప్రాణాలు తీసుకోవడానికి దారితీస్తోంది. ఈ భయంకరమైన పరిస్థితిని గుర్తించిన సుప్రీంకోర్టు 25 జులై 2025న కీలకమైన తీర్పు ఇచ్చింది. "నేర్చుకోవడంలో ఆనందం పోయి, ర్యాంకులు, ఫలితాలు, నిరంతర పోటీ ఆందోళనగా మారిపోయింది" అని న్యాయమూర్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై మద్దతు ఇవ్వడానికి, ఆత్మహత్యలను నివారించడానికి దేశంలో సమగ్రమైన, అమలు చేయదగిన చట్టపరమైన నియంత్రణలు లేవని కోర్టు లోతుగా విశ్లేషించింది. విద్యార్థుల ఆత్మహత్యలను ఆపడానికి 15 ముఖ్యమైన సూత్రాలతో కూడిన ఒక ప్రణాళికను ప్రకటించింది. విద్య అంటే కేవలం చదువు మాత్రమే కాదు, పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమని ఈ తీర్పు తేటతెల్లం చేసింది.

గణాంకాలు చెప్పే కఠిన వాస్తవం: జాతీయ నేర గణాంక సంస్థ 2022 నాటి "యాక్సిడెంటల్ డెత్స్ అండ్ సూసైడ్స్ ఇన్ ఇండియా" నివేదిక మన దేశంలో ఆత్మహత్య చేసుకున్న వారిలో 7.6 శాతం మంది విద్యార్థులే అని పేర్కొంది. 2022లో సుమారు 13,044 మంది విద్యార్థులు ప్రాణాలు తీసుకున్నారు. వీరిలో 2,248 మంది కేవలం పరీక్షలలో ఫెయిల్ అవడం వల్లే చనిపోయారని స్పష్టం చేసింది. 2001లో 5,425 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా 2022 నాటికి ఈ సంఖ్య 13,044కి చేరింది. నియంత్రణ లేని కోచింగ్ పరిశ్రమ యువత జీవితాలను ఎలా ప్రమాదంలో పడేస్తుందో విశ్లేషిస్తుంది.

సుప్రీంకోర్టు జోక్యం ఎందుకు?: ఈ తీర్పునకు తక్షణ కారణం, తన కుమార్తెకు జరిగిన అన్యాయంపై సుక్దేవ్ సాహా చేసిన పోరాటం. విశాఖపట్నంలోని ఒక కోచింగ్ సెంటర్‌లో నీట్ కోసం చదువుతున్న అతని పదిహేడేళ్ల కుమార్తె 2023 జులై 14న హాస్టల్ పైకప్పు నుండి పడిపోయి అనుమానాస్పదంగా మరణించింది. ఈ సంఘటనపై పోలీసులు సరిగా విచారించడం లేదని, కోచింగ్ సెంటర్ యాజమాన్యం నిజాలను దాచిపెడుతోందని ఆరోపిస్తూ సాహా హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ న్యాయం జరగకపోవడంతో చివరికి సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఈ కేసును విచారించిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం%ౌ%ఆ ఒక్క సంఘటనను కేవలం వ్యక్తిగత విషాదంగా చూడకుండా అది దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక సంక్షోభానికి, వ్యవస్థాగత లోపానికి నిదర్శనంగా విశ్లేషించింది. పోలీసు దర్యాప్తులో "లోతైన లోపాలు" ఉన్నాయని, "కీలక ఆధారాలను దాచిపెట్టే అవకాశం" ఉందని గమనించి సిబిఐ విచారణకు ఆదేశించడం ద్వారా వ్యవస్థల మధ్య జవాబుదారీతనం లేకపోవడంపైనా కోర్టు పరోక్షంగా దృష్టి సారించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, జీవించే హక్కు పరిధిలో మానసిక ఆరోగ్యం ఒక అంతర్భాగమని కోర్టు స్పష్టం చేసింది. ఈ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, అందుకే ఈ ఆదేశాలను జారీ చేయాల్సి వచ్చిందని పేర్కొంది.

సంస్థలే జవాబుదారీ వహించాలి: విద్యార్థుల సమస్యలను విద్యా సంస్థలు పట్టించుకోకపోయినా, ఆ నిర్లక్ష్యం ఆత్మహత్యకు దారితీస్తే, ఆ సంస్థలే బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు గట్టిగా హెచ్చరించింది. ఈ తీర్పు విద్యార్థుల మానసిక ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటానికి ఒక బహుళ-రంగ విధాన ఆవశ్యకతను ప్రతిబింబిస్తుంది. అన్ని విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు ఒకే రకమైన మానసిక ఆరోగ్య విధానాన్ని పాటించాలి.

దేశవ్యాప్తంగా మానసిక ఆరోగ్యానికి ఒక ప్రామాణిక విధానాన్ని ఏర్పాటు చేయాలి. వంద మందికి పైగా విద్యార్థులున్న ప్రతి విద్యా సంస్థలో కనీసం ఒక అర్హత కలిగిన కౌన్సెలర్, సైకాలజిస్ట్‌ను తప్పనిసరిగా నియమించాలి. చిన్న సంస్థలు తగినంత మంది కౌన్సెలర్‌లు ఉండేలా చూసుకోవాలి. పరీక్షా సమయాల్లో విద్యార్థి బృందాలకు మెంటార్‌లను కేటాయించాలి. మానసిక ఆరోగ్య సేవలు, స్థానిక ఆసుపత్రులు, ఆత్మహత్య నివారణ హెల్ప్‌లైన్‌లకు తక్షణ రెఫరల్ కోసం అన్ని విద్యా సంస్థలు ప్రోటోకాల్‌లను ఏర్పాటు చేయాలి. ఇది అత్యవసర పరిస్థితుల్లో త్వరగా చర్యలు తీసుకోవడానికి సహాయపడుతుంది. టెలీ-మానస్, ఆత్మహత్యల నివారణ హెల్ప్‌లైన్ నంబర్‌లను హాస్టళ్లు, తరగతి గదులు, సాధారణ ప్రాంతాలు, వెబ్‌సైట్‌లలో పెద్ద అక్షరాలతో ప్రముఖంగా ప్రదర్శించాలి. బోధన, బోధనేతర సిబ్బంది అందరూ

కనీసం సంవత్సరానికి రెండుసార్లు ధృవీకరించబడిన మానసిక ఆరోగ్య నిపుణులచే శిక్షణ పొందాలి. ఈ శిక్షణలో మానసిక ప్రథమ చికిత్స, ఆత్మహత్య సంకేతాలను గుర్తించడం, స్వీయ-హానిని ఎదుర్కోవడం, రెఫరల్ విధానాలు ఉండాలి. ఉపాధ్యాయులు, వార్డెన్లు మొదలైనవారు విద్యార్థులలో మానసిక క్షోభను గుర్తించి, సరిగ్గా స్పందించడానికి ఇది కీలకం. తల్లిదండ్రులు, సంరక్షకులను నిరంతరం అవగాహనా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. విద్యార్థులపై అనవసరమైన విద్యా ఒత్తిడిని తగ్గించి ఇంట్లో సహాయక వాతావరణాన్ని ప్రోత్సహించడం ఈ సెషన్ల లక్ష్యం. లైంగిక వేధింపులు, ర్యాగింగ్, కులం, వర్గం, లింగం, లైంగిక ధోరణి, వైకల్యం, మతం లేదా జాతి ఆధారిత బెదిరింపులకు సంబంధించిన సంఘటనలను నివేదించడానికి, పరిష్కరించడానికి, నివారించడానికి పటిష్టమైన, గోప్యమైన అందుబాటులో ఉండే సమగ్ర ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలను ఏర్పాటు చేయాలి. ఫిర్యాదుదారులు లేదా విజిల్ బ్లోయర్‌లపై ప్రతీకార చర్యలకు "జీరో-టాలరెన్స్ విధానం" ఉండాలి. ఇటువంటి కేసులలో మానసిక ఆరోగ్య నిపుణులకు తక్షణ రెఫరల్ తప్పనిసరి. ఫిర్యాదులపై సకాలంలో లేదా తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైతే ప్రత్యేకించి అటువంటి నిర్లక్ష్యం విద్యార్థి ఆత్మహత్యకు లేదా స్వీయ-హానికీ దారితీస్తే, అది "సంస్థాగత దోషం'గా పరిగణించబడుతుంది. ఇది నిర్వాహకులను నియంత్రణ మ చట్టపరమైన పరిణామాలకు బాధ్యులను చేస్తుంది. అన్ని హాస్టళ్లు ట్యాంపర్-ప్రూఫ్ సీలింగ్ ఫ్యాన్‌లు, భద్రతా పరికరాలను అమర్చాలి. అలాగే ఆత్మహత్యా యత్నాలను నిరోధించడానికి పైకప్పులు, బాల్కనీలు ఇతర ప్రమాదకర ప్రాంతాలకు ప్రవేశాన్ని నియంత్రించాలి. అకడమిక్ పని తీరు ఆధారంగా విద్యార్థుల బ్యాచ్‌లను వేరుచేయడం, బహిరంగంగా అవమానించడం, విద్యార్థి సామర్థ్యానికి అనుగుణంగా లేని విద్యా లక్ష్యాలను విధించడం వంటివి కోచింగ్ సెంటర్లు, విద్యా సంస్థలు చేయకూడదు. ఇది ఒత్తిడిని తగ్గించి, విద్యార్థులపై అనవసరమైన భారాన్ని తొలగించడానికి సహాయ పడుతుంది. విద్యా సంస్థలలో మానసిక ఆరోగ్యం శ్రేయస్సు పద్ధతులపై వార్షిక బాహ్య నిపుణులతో నిర్వహించాలి. ఆత్మహత్యా యత్నాన్ని జిల్లా అధికారులకు అధికారికంగా నివేదించాలి.

సంస్థలు అంతర్గత విచారణలు నిర్వహించి, నివారణ చర్యలను నమోదు చేయాలి, ఇది పారదర్శక తను పెంచుతుంది. బాధ్యతను నిర్ధారిస్తుంది. విద్యార్థుల ఆత్మహత్య లు, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన డేటాను సేకరించడానికి, విశ్లేషించడానికి ఒక జాతీయ డేటా బేస్‌ను ఏర్పాటు చేయాలని పరోక్షంగా ఈ తీర్పు సూచిస్తుంది. చివరగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు రెండు నెలల్లోగా ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల నమోదు, నియంత్రణ, పర్యవేక్షణకు నిబంధనలను నోటిపై చేయాలి, ఈ నిబంధనలు విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్య రక్షణలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఇది కోచింగ్ సెంటర్ల అదుపులేని వృద్ధిని, వాటిలో నెలకొన్న ఒత్తిడిని పరిష్కరించడానికి ఒక కీలకమైన చట్టపరమైన చర్య. ఈ మార్గదర్శకాల విజయం వాటిని ఎంత పకడ్బందీగా అమలు చేస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది. వార్షిక తనిఖీలు జవాబుదారీతనాన్ని పెంచుతాయి. కేవలం మార్కుల వెనుక పరిగెత్తే ధోరణిని వదిలిపెట్టి, పిల్లల సమగ్ర అభివృద్ధికి, మానసిక స్థితిస్థాపకతను ప్రోత్సహించే విద్య వైపు మన సమాజం మళ్లినప్పుడే సాధ్యమవుతుంది.

## లేబర్ అధికారిని తక్షణమే బదిలీ చేయాలని వినతి



పెద్దపల్లి, తెలంగాణ దిశ : పెద్దపల్లి అసిస్టెంట్ లేబర్ అధికారి హేమలతను తక్షణమే బదిలీ చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు కార్మిక శాఖ ఉన్నతాధికారుల కు పిర్యాదు చేసినట్లు బొంకూరి కైలాసం తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని వివిధ మండలాల పరిధిలోని భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు ఇవ్వడంలో అసిస్టెంట్ లేబర్ అధికారి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపిం చారు. లేబర్ కార్డులు ఇవ్వకపోవడంతో ఎందరో అసంఘటిత రంగ కార్మికులకు అన్యాయం జరుగుతోందని, లేబర్ కార్డుల ద్వారా రావాల్సిన బెనిఫిట్స్ అందడం లేదన్నారు. హేమలత బదిలీ చేసే వరకు పోరాడుతామని, అలాగే ఓ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కమిటీ మెంబర్లుగా బొంకూరి కైలాసం, కన్నం లక్ష్మణ్, శంకనపల్లి లక్ష్మణ్, కోటగిరి పాపయ్య, బొంకూరి రాములు, అడ్లూ రి ఈశ్వర్, పెర్క రాజేందర్, కత్తెరపాక ఎల్లయ్య, ఉప్పులేటి మొం దయ్య, ఆరేపల్లి క్రాంతి కుమార్ లను ఎన్నుకున్నారు.

## బోధనాభ్యాసనలో లైబ్రరీ పుస్తకాలను ఉపయోగించాలి

కోరుట్ల: ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు ఉపాధ్యాయులు బోధనాభ్యాసనలో లైబ్రరీ పుస్తకాలను ఉపయోగించాలని స్కూల్ కాంప్లెక్స్ స్టేట్ రిసోర్స్ పర్సన్ కటుకోజ్వల మనోహరి చారి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక మండల స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల టైంటేబుల్లో లైబ్రరీ విద్య కోసం తరగతులు కేటాయించాలన్నారు.

ప్రతి విద్యార్థి లైబ్రరీలోని పుస్తకాలపై అవగాహన కలిగి ఉండేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. తెలుగు ఉపాధ్యాయులకు తెలుగు భాష బోధనాంశాలపై సలహాలు, సూచనలు అందజేశారు. ఆనంతరం విద్యార్థుల అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలు,
బోధనలో మెరుగైన పద్ధతులు, విద్యా ప్రమాణాలు పెంపొందించడం, పరీక్ష ఫలితాల్లో విద్యార్థుల ప్రగతి వంటి అంశాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు, రీసోర్స్ పర్సన్లు భానుమూర్తి, నేరెళ్ల రామకృష్ణశాస్త్రి, సీఆర్పీలు గంగాధర్, తెలుగు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# సినిమా..

## కిరణ్ అబ్బవరం బాలీవుడ్ ఎంట్రీ?



గత ఏడాది 'క' చిత్రంతో కెరీర్‌లోనే భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు యువ హీరో కిరణ్ అబ్బవరం. ప్రస్తుతం ఆయన వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..'మిర్జాపూర్' సిరీస్‌తో ప్రతిభావంతుడైన దర్శకుడిగా గుర్తింపును తెచ్చుకున్నారు ఆనంద్ అయ్యర్. తాజాగా ఆయన ఓ పాన్ ఇండియా చిత్రానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో కిరణ్ అబ్బవరం కథానాయకుడిగా నటించనున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయమై సంప్రదింపులు పూర్తయ్యాయని, త్వరలో అధికారిక ప్రకటన వెలువడుతుందని అంటున్నారు. కిరణ్ అబ్బవరం ప్రస్తుతం కే ర్యాంప్, చెన్నై లవ్‌స్టోరీ చిత్రాల్లో నటిస్తున్నారు. సుకుమార్ రైటింగ్స్ సంస్థలో ఓ సినిమా ఖరారైందని తెలిసింది. 'క' సినిమా ద్వారా వచ్చిన గుర్తింపు వల్లే కిరణ్ అబ్బవరం బాలీవుడ్ దర్శకుడి దృష్టిలో పడ్డారని, ఒకవేళ ఈ ప్రాజెక్ట్ నిజమైతే ఆయన కెరీర్‌లో మరో మెట్టెక్కడం ఖాయమని ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్నది.

## చీర కట్టులో మృణాల్



సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ తెలుగులో తక్కువ సమయంలోనే టాప్ హీరోయిన్స్ జాబితాలో చేరి పోయింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి నటన ప్రతిభ ఉన్న కారణంగా మృణాల్ ఠాకూర్‌తో ఎక్కువ సినిమాలు చేసేందుకు తెలుగు ఫిల్మ్ మేకర్స్ ఆసక్తిగా ఉన్నారు. కానీ మృణాల్ మాత్రం ఎక్కువగా బాలీవుడ్ సినిమాల్లో నటించాలని అనుకుంటున్నట్లుగా ఉంది. అందుకే మృణాల్ ఠాకూర్ ఇప్పటి వరకు హిందీ సినిమాలతో బిగ్ బ్రేక్ దక్కకున్నా అక్కడే ఎక్కువ సినిమాలు చేస్తూ ఉంది. ఇటీవల కూడా మృణాల్ హిందీ సినిమాతో వచ్చింది, రెండు మూడు హిందీ సినిమాలను ఆమె చేస్తూనే ఉంది. తెలుగులో చాలా అరుదుగా మాత్రమే ఈ సినిమాలు చేయడం ద్వారా విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెల్సిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో మృణాల్ ఠాకూర్ అందాల షో మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో అందం గురించి చేసిన వ్యాఖ్యల కారణంగా వార్తల్లో నిలిచిన విషయం తెల్సిందే. సినిమాలతో కంటే ఎక్కువగా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా మృణాల్ ఠాకూర్ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు సైతం ఎప్పటిలాగే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో మృణాల్ ఠాకూర్ ఏ ఫోటోలు షేర్ చేసినా తెగ వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం. 15 మిలియన్‌లకు పైగా ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న మృణాల్ ఠాకూర్ చీర కట్టు ఫోటోలను షేర్ చేసిన ప్రతి సారి లక్షల కొద్ది లైక్స్, అంతకు మించి కామెంట్స్, షేర్స్ దక్కుతూ ఉంటాయి. చీర కట్టులో మృణాల్ ఎప్పటికంటే దాదాపుగా డబుల్ అందంగా కనిపిస్తుంది అని చాలా మంది అంటూ ఉంటారు. చీర కట్టులో మృణాల్ ఠాకూర్ ఇన్‌స్టాగ్రామ్‌లో మృణాల్ ఈ ఫోటోలను షేర్ చేసి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఈ చీర కట్టు ఫోటోల్లో మృణాల్ చాలా అందంగా ఉంది. ఈ ఫోటోలతో పాటు ఇన్‌స్టాలో.. గణేష్ చతుర్థి ఎప్పుడూ నాకు ప్రత్యేకమైన పండుగ, ఇంట్లో ఎప్పుడూ సంతోషంను నింపే పండుగ. ఈ సంవత్సరం పార్వతి దేవికి, దైవిక స్త్రీత్వం, శక్తి గణేషుడి కృపతో మేము సంప్రదాయంగా మేము ఈ పండుగ జరుపుకుంటున్నాము. బంగారు రంగులతో కప్పబడిన గణేషుడి ఆశీర్వాదం దక్కడం చాలా సంతోషంగా ఉంది, అంతే కాకుండా ఆత్మ విశ్వాసం పెంచే విధంగా ఉందని మృణాల్ పోస్ట్ చేసింది. మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాగా వైరల్ అవుతోంది. నటిగానే కాకుండా సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా రెగ్యులర్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తున్న విషయం తెల్సిందే...

## 'అమ్మ మరణం కొందరికి ఎంటర్‌టైన్‌మెంట్ అయ్యింది..



బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీకపూర్ తన తల్లి, దివంగత నటి శ్రీదేవి మృతిని గుర్తు చేసుకుంటూ చేసిన భావోద్వేగపూరిత వ్యాఖ్యలు చేసింది. ఒక ఇంటర్వ్యూలో జాన్వీ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సందర్భంగా ఆమె తన కుటుంబం ఎదుర్కొన్న బాధలు, అవమానాలను ఇంటర్వ్యూలో వివరించారు. 'ఒకానొక సమయంలో మా కుటుంబ సభ్యులను మనుషుల్లా కూడా చూడలేదు. మమ్మల్ని ఏదోలా చూశారు. కొందరు మా మీద బురద జల్లాలని ప్రయతించారు. ఎవరూ సానుభూతి చూపలేదు' అని ఆవేదన వ్యక్తం చేసింది. శ్రీదేవి 2018లో దుబాయిలో చనిపోయిన విషయం తెలిసిందే. అదే సమయంలో జాన్వీ తన తొలి సినిమా 'ధడక్'కి సిద్ధమవుతోంది. తల్లి మరణవార్త ఇంకా తానూ మానసికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్న సమయంలో సినిమా ప్రమోషన్స్, మీడియా ఈవెంట్లకు హాజరుకావాల్సి రావడం తనపై తీవ్రమైన ఒత్తిడిని తెచ్చిందని జాన్వీ ఆవేదన వ్యక్తం చేసింది. 'అమ్మ మరణం నాకు వ్యక్తిగతంగా ఎంతటి కోపం, బాధ కలిగించిందో.. కొంతమందికి అది ఒక గాసిప్ అయింది. ఓ ఎంటర్‌టైన్‌మెంట్ అయింది. నేను నవ్వితే తప్పు, సైలెంట్‌గా ఉంటే మౌనంగా ఉందని వ్యాఖ్యానించేవారు' అంటూ మీడియా వ్యవహారశైలి పై జాన్వీ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. జాన్వీ కపూర్ తల్లి మృతి తర్వాత నటనా వారసత్వాన్ని కొనసాగిస్తూ.. కష్టపడు తూ తన సినీ ప్రయాణాన్ని జాన్వీ కొన సాగిస్తున్నది. ఇటీవల 'పరమ్ సుందరి' మూవీతో ప్రేక్ష కుల ముందుకు వచ్చిన జాన్వీ.. ప్రస్తుతం కొత్త ప్రాజె క్టులతో బిజీగా ఉన్నారు. 'సన్నీ సంస్కారి కీ తులసీ కు మారి' సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నది. ఈ మూవీ అక్టోబర్ 2న విడుదల కానున్నది. అదే సమయ ంలో తెలుగులో రామ్ చరణ్ సరసన 'పెద్ది' సినిమాలో నటిస్తున్నది. ఈ చిత్రానికి బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా 2026 మార్చి 27న విడుదల కానున్నది.

## కాత్యాయనిగా అలరిస్తా



'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' తర్వాత కొన్ని ఆఫర్లు వచ్చాయి. కానీ సెలక్టివ్‌గా వెళ్లాలని వెయిట్ చేశా. మంచి కంటెంట్ ఉన్న కథ కోసం ఎదురు చూస్తున్నప్పుడు 'లిటిల్ హార్ట్స్' ప్రాజెక్ట్ నా దగ్గరకొచ్చింది. డైరెక్టర్ సాయిమార్తాండ్ ఈ కథ చెప్పినప్పుడు ఎట్కాగ్జెటింగ్‌గా అనిపించింది. ప్రతి పాత్రనూ డిజైన్ చేసిన తీరు సూపర్. నా 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు'లో లవ్‌స్టోరీతోపాటు ఎమోషనల్ కంటెంట్ ఉంటుంది. ఈ సినిమా అలా కాదు. ఇది కంప్లీట్ లైట్ హార్టెడ్ మూవీ. కాలేజీ రోజుల్లో ఉండే ఫన్‌తో ఈ సినిమా సాగుతుంది. యూత్‌కి విపరీతంగా నచ్చే సినిమా ఇది.' అని శివాని నాగరం అన్నారు. మౌళి తనుజ్, శివాని నాగరం జంటగా నటించిన యూత్‌ఫుల్ లవ్‌స్టోరీ 'లిటిల్ హార్ట్స్'. సాయిమార్తాండ్ దర్శకుడు. ఆదిత్య హాసన్ నిర్మాత. బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వారా ఈ చిత్రం ఈ నెల 5న విడుదల కానుంది. ఈ సందర్భంగా కథానాయిక శివాని నాగరం విలేకరులతో ముచ్చటించారు. 'ఇందులో నా పేరు 'కాత్యాయని'. ప్రతి అమ్మాయి తమతో తాము పోల్చుకునేలా నా పాత్ర ఉంటుంది. అఖిల్, కాత్యాయని స్నేహం, ప్రేమ.. ప్రతి ఒక్కరి కాలేజ్ రోజుల్ని గుర్తు చేస్తుంది. ఈ సినిమా థియేటర్‌కోసం చేసిందే అయినా.. బన్నీ వాస్, వంశీ నందిపాటి ఎంటర్ అయ్యాక, సినిమా రేంజ్ మారింది. ఈటీవీ విన్ రిలీజ్ చేస్తున్న తొలి థియేట్రికల్ ఫిల్మ్ ఇదే కావడం విశేషం' అని తెలిపారు శివాని నాగరం.

## 'వేదం 2'పై డైరెక్టర్ క్రిష్ కీలక వ్యాఖ్యలు..!



2010లో డైరెక్టర్ క్రిష్ తెరకెక్కించిన క్లాసిక్ ఫిల్మ్ 'వేదం' ప్రేక్షకుల మనసుల్లో ఎంతగా నిలిచిపోయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అల్లు అర్జున్, మంచు మనోజ్, అనుష్క లు ముఖ్య పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి అప్పట్లో మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చినా, కాలక్రమంలో అది ఒక కల్ట్ క్లాసిక్‌గా మారింది. ఈ సినిమాలోని పాత్రలు హీరోల కెరీర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాయి. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రాదని అందరూ భావించారు. ఎందుకంటే సినిమా క్లైమాక్స్‌లో బన్ని (కబీర్) మరియు మనోజ్ (విజయ్) పాత్రలు మరణిస్తాయి. కానీ తాజాగా, డైరెక్టర్ క్రిష్ ఇచ్చిన ఇంటర్వ్యూలో వేదం 2 గురించి ఆసక్తికర విషయాలు బయటపడ్డాయి. అనుష్క ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఘాటి సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ మీడియా ఇంటర్వ్యూలో క్రిష్ మాట్లాడుతూ.. "వేదం క్లైమాక్స్‌లో అనుష్క ట్రైన్ ఎక్కుతుంది. బయట వర్షం పడుతుంది. జీవితం మీద ఆశ ఉంది అన్నట్టు ముగింపు ఉంటుంది. అయితే అప్పుడే సరోజ పాత్రకి సీక్వెల్ ప్లాన్ చేయాలని అనుకున్నాను. తిలక్ గారు రాసిన 'ఊరి చివర ఇల్లు' అనే నవలలో 'రమ' అనే వేశ్య పాత్ర నన్ను చాలా ఆకట్టుకుంది. దాన్ని ప్రేరణగా తీసుకుని, సరోజ పాత్ర ఆధారంగా ఓ గొప్ప లవ్ స్టోరీ రాసాను. అనుష్కకు కథ చెప్పగానే ఆమె చాలా ఇష్టపడింది. అప్పటి నుంచి ఎప్పుడూ అడుగుతుంటుంది – 'సరోజ సినిమా ఎప్పుడు?' అని. కానీ దానికి సరైన సమయం కావాలి." క్రిష్ వ్యాఖ్యల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది – ఈసారి 'వేదం 2' ఒక డైరెక్ట్ సీక్వెల్ కాకపోయినా, అనుష్క పోషించిన "సరోజ" పాత్ర ఆధారంగా కొత్త కథగా తెరకెక్కనుంది. అదే 'సరోజ' అనే టైటిల్‌తో వచ్చే అవకాశం ఎక్కువ. ఈ సినిమాలో అనుష్క మళ్లీ వేశ్య పాత్రలో నటిస్తుండగా, కథ మొత్తం ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీగా మలచబడనుందన్న విషయం కూడా ఆయన చెప్పిన మాటల ద్వారా తెలుస్తోంది. ఇప్పుడు అసలైన ప్రశ్న.. ఈ సరోజ కథ ఎప్పుడు తెరపైకి వస్తుంది? అనేది. క్రిష్, అనుష్క ఇద్దరూ బిజీగా ఉన్నప్పటికీ, ఫ్యాన్స్ మాత్రం ఈ అనౌన్స్మెంట్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215